


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

నాలుగేళ్ల వైసీపీ పాలనలో మహిళలపై 52 వేల 587 దాడులు, అఘాయిత్యాలు జరిగాయి. 22 వేల 278 మంది మహిళలు కనిపించకుండా పోయారు. 3 వేల 372 మందిపై అత్యాచారాలు జరిగాయి. 41 మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు జరిగాయి. ఏ సైకో వస్తాడో ఏం చేస్తాడో తెలియని పరిస్థితి. -నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# రాష్ట్ర భవిత... మహిళల చేతుల్లోనే




3,4

- మార్పు కోసం మహాశక్తి సంకల్పం తీసుకోవాలి
- రథసారథులు ఆడబిడ్డలే
- టీడీపీ ఆవిర్భావంతోనే మహిళా సంక్షేమం
- జె బ్రాండ్స్‌తో సొంత మద్యం అమ్మడమే మద్య నిషేధమా?
- సోషల్ మీడియాలో వెకిలి వ్యాఖ్యలు చేస్తే చెప్పు చూపించండి
- చెప్పుతీసుకుని కొట్టేవారు లేకనే ప్రభుత్వ సర్వేల పేరుతో వ్యక్తిగత వివరాలు అడుగుతున్నారు
- నేడు ఇంటి అద్దెతో సమానంగా కరెంటు బిల్లు
- మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభ కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు
- పార్టీ కార్యాలయంలో జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన టీడీపీ అధినేత

## ఇసుక తవ్వకాలపై జగన్‌కు ఝలక్!

- నిలిపివేతకు సుప్రీంకోర్టు ఆదేశం
- జగన్ సర్కార్‌కు ఎదురుదెబ్బ
- ఎన్జీటీ ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ
- రూ.18 కోట్ల జరిమానాపై మాత్రమే స్టే

వివరాలు 2వ పేజీలో..

## రాయలసీమ ప్రాజెక్టుల ముసుగులో రూ. 900 కోట్ల దోపిడీ నిజమే!

- పాలకుల మౌనం అంగీకారమనే భావించాలా?
- సొమ్మును దారి మళ్లించి తెలియనట్టు ఉంటామంటే ఊరుకోం
- కేంద్ర ప్రభుత్వ సంస్థలు పీఎఫ్‌సీ, ఆర్ఈసీల పాత్రపైనా అనుమానం
- పీఏసీ చైర్మన్, పయ్యావుల కేశవ్

వివరాలు 7వ పేజీలో..

## ఎడాపెడా అరెస్టులు కుదరవ్!

ప్రజల న్యాయపరమైన హక్కులపై సూచనలు

వివరాలు 8వ పేజీలో..

## వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తే సహించను



- మా కుటుంబాన్ని టార్గెట్ చేస్తే ఎవరినీ వదిలిపెట్టను
- విషప్రచారం కుట్రలకి చెక్ పెడతాను
- పోతుల సునీత, గుర్రంపాటి దేవేందర్ రెడ్డిలపై చెరో రూ. 50 కోట్ల దావా
- వాంగ్మూలం నమోదు అనంతరం మీడియాతో మాట్లాడిన నారా లోకేష్

6

## కియాతో సంపద సృష్టించాం

KIA

10 లక్షల కార్ల మైలురాయిపై చంద్రబాబు అభినందనలు

## చంద్రుని వైపు చక్కగా సాగుతున్న ప్రయాణం



4

భారతదేశపు అంతరిక్ష ఆశల ప్రయాణం 'చంద్రయాన్-3' శుక్రవారం ప్రణాళిక మేరకు విజయవంతంగా ప్రారంభమైంది. ముందుగా అనుకున్న ప్రకారం మధ్యాహ్నం 2.35 నిమిషాలకు ఈ బృహత్తర ప్రయోగాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శ్రీహరికోట వద్ద ఉన్న లాంచ్ సెంటర్ నుంచి ప్రయోగించింది.

యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 2039.4 కి.మీ. | నేడు యువగళం పునఃప్రారంభం

చైతన్యరథం

# చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం కియా

◆ 10 లక్షల కార్ల మైలురాయికి చేరటం అభినందనీయం

◆ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



అమరావతి: దిమాక్ ఉన్న సీఎం చంద్రబాబు దునియా మొత్తం చూసి దూరదృష్టితో కియా తెచ్చారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. కోడికత్తి ఆలోచనల కోడి మెదడున్న విపక్షనేత జగన్ అప్పట్లో కియాకి భూములు ఇవ్వొద్దన్నారు. కియా ఆరంభం కాకుండా కోర్టుకెళ్తానన్నారు. కియాని తరిమి కొడతానన్నారు. కియా కార్లు అమ్ముడుపోవట్లేదని, కమీషన్ల కోసం తెస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు ముందుచూపుతో తెచ్చిన కియా కరవునేలలో కార్లు పండిస్తూ.. ఓ వైపు ఉద్యోగాలు, మరోవైపు రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెడుతూ అభివృద్ధికి చిహ్నమైంది. సీఎం అయిన తరువాత జగన్ కియాపై మాటమార్చేశారు. తన తండ్రి లేఖ వల్లే కియా వచ్చిందని తప్పుడు లేఖ సృష్టించుకున్నారు. అదే కియా పదిలక్షల కార్లు ఉత్పత్తి చేసి రికార్డు క్రియేట్ చేస్తే... అది తన గొప్పే అంటూ ట్వీట్లు వేస్తున్నారు. రాజకీయాల్లో ఇలా రెండు నాలుకలు, రెండు ముఖాలు ప్రదర్శించి ఊసరవెల్లిని మించిపోయిన జగన్.. తన జే ట్యాక్స్ కోసం లులూ, అమర్ రాజా, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ మాదిరిగా కియాని తరిమేయకుండా ఉంటే అదే కియాకి అయన ఇచ్చే అతిపెద్ద ప్రోత్సాహకం. సీఎంగా చంద్రబాబు పట్టువదలని విక్రమార్కుడి ప్రయత్నాలు, తెలుగుదేశం ప్రభుత్వం కృషితో వచ్చిన కియా 10 లక్షల కార్లు ఉత్పత్తిని అధిగమించిన సందర్భంగా సంస్థ యాజమాన్యానికి, ఉద్యోగులకి శుక్రవారం ఒక ప్రకటనలో లోకేష్ అభినందనలు తెలిపారు.

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 2039.4 కి.మీ.

155వరోజు యువగళం పాదయాత్ర వివరాలు:

ఉదయగిరి/కందుకూరు (ఉమ్మడి ప్రకాశం జిల్లా) నియోకవర్గాలు

సాయంత్రం

4.00 – కొండాపురం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.

4.15 – మర్రిగుంట క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.

5.15 – రెనమాలలో ముస్లింలతో సమావేశం.

6.45 – నేకునంపేట తూర్పుపాలెంలో స్థానికులతో సమావేశం.

7.00 – కొత్తపటలో స్థానికులతో మాటామంతీ.

7.10 – ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.

8.10 – పెంట్రాల తాతా హోటల్ సెంటర్‌లో స్థానికులతో సమావేశం.

8.35 –జంపాలవారిపాలెంలో రైతులతో సమావేశం.

8.45 – వాకమల్లోరిపాలెంలో స్థానికులతో మాటామంతీ.

9.15 – లింగసముద్రంలో స్థానికులతో సమావేశం.

9.35 – తిరుమలశెట్టి కోటయ్య సెంటర్‌లో స్థానికులతో మాటామంతీ.

9.45 – లింగసముద్రం ఎస్సీ కాలనీలో దళితులతో సమావేశం.

9.50 – లింగసముద్రం బలిజ పాలెంలో బలిజలతో సమావేశం.

10.05– రామకృష్ణాపురంలో స్థానికులతో మాటామంతీ.

11.05 – వెంగళాపురంలో స్థానికులతో మాటామంతీ.

11.35 – వెంగళాపురం శివారు విడిది కేంద్రంలో బస.

# ఇసుక తవ్వకాలపై జగన్‌కు ఝలక్!

న్యూఢిల్లీ: ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ఇసుక తవ్వకాల నిలిపివేయాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్‌లో నిబంధలకు విరుద్ధంగా ఇసుకను తవ్వేస్తున్నారంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం శుక్రవారం విచారణ నిర్వహించి, ఎన్జీటీ తీర్పును నిలుపుదల చేయడానికి నిరాకరిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం యథాతథంగా అమలు చేయాలని ఆదేశించింది.

అయితే ఎన్జీటీ విధించిన రూ.18 కోట్ల జరిమానాపై మాత్రం స్టే విధించింది.కాగా ఏపీలో ఇసుక తవ్వకాలకు జయప్రకాశ్ వెంచర్స్‌కు ప్రభుత్వ అను మతించింది.దీంతో ఆసంస్థ నిబంధన లకు విరుద్ధంగా యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టింది. అయితే యం త్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఎన్జీటీలో పిటిషన్ దాఖలైంది.

ఈ పిటిషన్‌పై 2022, మార్చి 23న ఏన్జీటీ విచారిం చింది. బీ2 కేటగిరి ఇసుక రీచ్‌లో పాక్షికంగా యంత్రాలతో తవ్వడానికి అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమని ఎన్‌జీటీ తెలిపింది. బీ1, బీ2 కేటగిరి కింత తవ్వకాలకు పర్యావరణ అనుమతులివ్వడాన్ని సమీక్షించాలని సూచించింది. ఇసుక తవ్వకాలతో పర్యావరణానికి జరిగిన నష్టాన్ని గుర్తించాలని నిపుణు కమిటీని నియమించి ఆదేశాలు జారీ చేసింది. నదీ గర్భం, నదీ తీరాల్లో భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేసుకునేందుకు అను మతులు ఇవ్వడంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎన్జీటీ ఆదేశించింది. అలాగే ప్రభుత్వానికి రూ.18 కోట్లు జరిమానా విధించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎన్జీటీ ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎన్జీటీ తీర్పును సమర్ధించింది. ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని ఆదేశించింది.



దివిసీమ ఉప్పెన

1977 ఉప్పెనతో అతలాకుతలమైన దివిసీమను ఆదుకోవడానికి తన వంతుగా సోదరసమానుడైన ఎ.ఎన్.ఆర్. తో కలసి విరాళాలు సేకరించి దివిసీమ ప్రజలకు అందించి అండగా నిలిచిన ప్రజల మనిషి అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



ప్రజల వద్దకే పాలన

సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వ యంత్రాంగమే ప్రజల వద్దకు వెళ్లే వినూత్న కార్యక్రమానికి 1995 నవంబర్‌లో శ్రీకారం చుట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్

# చంద్రబాబు పెద్ద మనసు

ద్విచక్ర వాహనం నుంచి పడిపోయిన మహిళలకు కారు దిగి పరామర్శ తన కాన్వాయ్ వాహనంలో ఇంటికి



అమరావతి: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన పెద్ద మనసు చాటికున్నారు. ఉండవల్లి నివాసం నుంచి పార్టీ కార్యాలయానికి వెళుతుండగా శుక్రవారం ప్రకాశం బ్యారేజ్ సమీపంలో సీతానగరం దగ్గర ద్విచక్ర వాహనం నుంచి పడి పోయిన ఇద్దరు మహిళలు కనిపించారు. వెంటనే చంద్రబాబు తన కారు దిగివచ్చి మహిళలను పరామర్శించారు. కాన్వాయ్‌లో అందుబాటులో ఉన్న మెడికల్ ఆఫీసర్ ద్వారా మహిళకు ప్రాథమిక చికిత్స అందించారు. మహిళతో మాట్లాడి దైర్యం చెప్పారు. తన కాన్వాయ్‌లోని వాహనంలో ఇంటివద్ద దిగబెట్టి రావాలని సిబ్బందిని ఆదేశించారు. చంద్రబాబు కాన్వాయ్‌లోని సిబ్బంది.. బాధిత మహిళకు తాడేపల్లి హెల్త్ సెంటర్‌లో ప్రథమ చికిత్స అందించి, ఇంటివద్ద దిగబెట్టి వచ్చారు.

చైతన్యరథం

# రాష్ట్ర భవిత మహిళల చేతుల్లోనే



అమరావతి: టీడీపీ పాలనతోనే రాష్ట్రంలో మహిళా సంక్షేమం సాధ్యమైందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మహిళా సంక్షేమాన్ని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు...తరువాత అని చూడాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో పార్టీ మినీ మేనిఫెస్టోలోని మహాశక్తి పథకాలపై సదస్సు నిర్వహించారు. సభ అనంతరం మహాశక్తి చైతన్య రథయాత్రను చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ....నా మహాశక్తి రథసారధులు ఆడబిడ్డలే. ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారతకు పెద్దపీట వేసింది. నేడు మహాశక్తి తీసుకొస్తున్నా. మహాశక్తి పదం నా మనసులో నుంచి వచ్చింది. రాష్ట్రంలోని మహిళల స్థితిగతులను మహాశక్తి కార్యక్రమం ద్వారా మార్చేస్తాం. అనాడు 1986లో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. ఆ తర్వాత కాలంలో ఆస్తిహక్కును దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ఆడపిల్లలకు పెళ్లి చేసి ఒక అయ్య చేతిలో పెడితే చాలనుకునే రోజుల్లోనే ఎన్టీఆర్ పద్మావతి మహిళా యూనివర్సిటీ పెట్టి విద్యను ప్రోత్సహించారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ స్కూళ్లు, కాలేజీలు తీసుకొచ్చాం. విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు ఇచ్చాం. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాం. మన జనాభాలో సగం మహిళలే. మీకు తిరుగులేదు. శక్తి సామర్థ్యాల్లో మగవాళ్లకు మహిళలు ఏ మాత్రం తీసిపోరని నిరూపితమైపోయింది. మహిళా సంక్షేమానికి నేను అనేక కార్యక్రమాలు తీసుకొచ్చాను. వినూత్న



పథకాలు అమలు చేశాను. ఆర్టీసీ బస్సుల్లో మహిళలను కండక్టర్లుగా నియమించాం. ఇప్పుడైతే ఏకంగా బస్సులు నడిపే శక్తి మహిళలకు వచ్చేసింది. ఆలోచనల పరంగా మహిళలే అత్యంత శక్తిమంతులని శాస్త్రీయంగానూ నిరూపితమైంది. నేడు ఐటీలో చూడండి. భర్త కంటే భార్యకే ఎక్కువ జీతం వస్తోంది. మన ఇళ్లలో గమనిస్తే కొడుకు కంటే కోడలికే ఎక్కువ జీతం వస్తుంది అని చంద్రబాబు నాయుడు అన్నారు.

## రాష్ట్రంలో ఎవరికైనా రక్షణ ఉందా?

వైసీపీ పాలనలో నేడు రాష్ట్రంలో ఎవరికైనా రక్షణ ఉందా.. ఏ సైకో ఎటునుంచి దాడి చేస్తాడో అన్న భయం నేడు మహిళల్లో ఉంది.. పోలీస్ వ్యవస్థ ఏమయ్యిందని చంద్రబాబు ప్రశ్నించారు. మన హాయంలో ఆడబిడ్డల పట్ల కన్నెత్తి చూసే ధైర్యం ఎవరికైనా ఉండేదా? నేడు బయటకు వెళ్లిన విద్యార్థినులు ఇంటికి వస్తారో లేదో అని భయం గుప్పెట్లో మహిళలు బతుకుతున్నారు. రేపల్లెలో స్కూల్‌కు వెళుతున్న విద్యార్థినిపై గంజాయి బ్యాచ్ అల్లరి చేస్తే ఎదిరించిన తమ్ముడిపై దాడి చేసి పెట్రోల్ పోసి సజీవంగా దహనం చేశారు. ఇంత జరిగితే జగన్ ఎందుకు అక్కడకు వెళ్లలేదు? ఆయన పిల్లలకో, కుటుంబ సభ్యులకో ఇలా జరిగితే జగన్ స్పందించరా? ఈ 4 ఏళ్లల్లో మహిళలపై 52,587 దాడులు, వేధింపుల ఘటనలు జరిగాయి. 22,278 మంది ఆడబిడ్డలు కనిపించకుండా పోయారని కేంద్రం చెబుతుంది. 3,372 అత్యాచారాలు, 41 సామూహిక అత్యాచారాలు జరిగాయి. తాడేపల్లిలో ముఖ్యమంత్రి ఇంటికి కూతవేటు దూరంలో యువతిపై అత్యాచారం జరిగితే నిందితుల్ని ఇంత వరకు పట్టుకోలేదు. టీడీపీ హయాంలో పిడుగురాళ్లల్లో ఒక బాలికపై అత్యాచారం జరిగితే 22 బృందాలు వేసి గాలిస్తే నిందితుడు రెండో రోజు భయంతో ఆత్మహత్య చేసుకున్నాడు.... అది టీడీపీ సమర్థత. కాని నేడు అత్యాచారాలకు పాల్పడిన నిందితులు యథేచ్ఛగా తిరుగుతున్నారు. మద్యపాన నిషేధం హామీ ఏమయ్యింది? నాసి రకం బ్రాండ్‌లు తెచ్చారు. 15 ఏళ్ల పాటు మద్యాన్ని తాకట్టు పెట్టి రూ.33 వేల కోట్ల అప్పు తెచ్చారు. ఈ రాష్ట్రంలో దొరికే బ్రాండ్లు పక్క రాష్ట్రంలో ఎక్కడా దొరకవు. దుర్మార్గపు జగన్మోహన రెడ్డి తన అసమర్థతతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయే. గంజాయి తాగి, డ్రగ్స్ కి అలవాటు పడిన వారిని మనం కాపాడుకోగలమా? పిల్లలు ప్రయోజకులు కావాలని తల్లిదండ్రులుగా మనం కోరుకుంటాం. నిన్న విశాఖలో ఓ స్కూలు దగ్గర గంజాయి దొరికిందని చంద్రబాబు అన్నారు.

వైసీపీ అధికాంరలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో నిత్యవసర ధరలు పెంచేశారు. జగన్ రెడ్డి ఒక చేత్తో రూ. 10 ఇచ్చి మరో చేత్తో రూ. 100 లాక్కుంటున్నారు. ధరల నియంత్రణకే నేను రైతు బజారులు పెట్టాను. నేడు ఉప్పూ, పప్పూ అన్నీ మండిపోతున్నాయి. దేశంలో ఎక్కువ నిత్యావసర ధరలు ఉన్నది ఏపీలోనే. కరెంటు చార్జీలు, ఆర్టీసీ చార్జీలు , పెట్రోల్ రేట్లు... ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ పెంచేశారు. టీడీపీ హయాంలో కరెంటు చార్జీలు పెంచలేదు. జగన్ ప్రభుత్వంలో 7 సార్లు కరెంటు చార్జీలు పెంచారు. ఇప్పుడు కరెంట్ బిల్లు అనేది...ఇంటి అద్దె అంత అయ్యింది. ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇసుక దొరుకుతోందా? ఇసుకను అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలించి వైసీపీ నేతలు కోట్లు దండుకుంటున్నారు. మళ్లీ జగన్ వస్తే మీ ఇళ్లు , పొలాలు కొట్టేస్తారు. ఎవరికీ రక్షణ ఉండదు.

(మిగతా వివరాలు 4వ పేజీలో)

## ఒక బిడ్డకే అమ్మఒడి ఇస్తే రెండో బిడ్డ పరిస్థితి ఏమిటి?

ఇక వైసీపీ ప్రభుత్వం గొప్పగా చెపుతున్న అమ్మఒడి పథకంలో లోపాలపై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. జగన్ చెప్పినట్లు ఒక బిడ్డకే అమ్మఒడి కింద రూ. 15 వేలు ఇచ్చి ఆ బిడ్డనే చదివిస్తే మరో బిడ్డ పరిస్థితి ఏమిటి.. ఆ తల్లి ఒప్పుకుంటుందా అని చంద్రబాబు ప్రశ్నించారు. అందుకే తల్లికి వందనంలో భాగంగా ఇంట్లో ఎందరు పిల్లలు ఉంటే అందరికీ ఏడాదికి రూ. 15 వేలు ఇస్తాం. ఆడబిడ్డ పుడితే భారమని భావించే రోజుల్లోనే చైల్డ్ ప్రొటక్షన్ స్కీం పెట్టి రూ. 5 వేలు వారి పేరుతో డిపాజిట్ చేశాం. తద్వారా ఆడబిడ్డలకు అండగా నిలిచాం. ఆ తర్వాత ఆ సాయం వారి చదువుకు ఉపయోగ పడింది. ప్రతిభా భారతిని మహిళా స్పీకర్ చేశాం. ఇళ్ల పట్టాలు మహిళల పేరు మీదే ఇచ్చాం. ఇళ్లు కట్టించాం. రుణాలు మహిళల పేరు మీదనే ఇచ్చాం. డ్వాక్రా ఏర్పాటుతో మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాం. నా చిన్నతనంలో నా తల్లి వంటిట్లో పడిన ఇబ్బందులు చూశా. దీపం పథకం తెచ్చి మహిళల జీవితాల్లో వెలుగులు తెచ్చాం. నేడు గ్యాస్ సిలిండర్ ధర చూసి మళ్లీ కట్టెల పొయ్యి దగ్గరకు పోయే స్థితి వచ్చింది. అందుకే మనం అధికారంలోకి రాగానే మహాశక్తి కార్యక్రమం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. నేను డ్వాక్రా సంఘాలు పెడితే చాలామంది ఎగతాళి చేశారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తెచ్చా. పొదుపు నేర్పించా... మనం తెచ్చిన డ్వాక్రా సంఘాలు ప్రపంచం గర్వించే స్థాయికి ఎదిగాయి. పసుపు కుంకుమ కింద రూ.10 వేల కోట్లు ఆర్థిక సాయం చేశాం. మహిళలకు 11 రకాల ఆరోగ్య పరీక్షల కోసం ఆర్థిక సహాయం చేశాం. ఒక అన్న గా ఒక తమ్ముడిగా ఒక తండ్రిగా ఆలోచించి శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయించిన ఘనత టీడీపీది. 'అమృత హస్తం' కింద గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం ఇచ్చాం....బేబీ కిట్లు, తల్లి-బిడ్డ ఎక్స్ ప్రెస్, బాలామృతం, సామూహిక శీమంతాలు, పెళ్లి కానుకలు ఇచ్చిన ఘనత టీడీపీకే దక్కుతుంది. మహాశక్తి పథకంలో భాగంగా ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం. విద్యను ప్రోత్సహించేందుకే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం. ఇక ఆడబిడ్డ నిధికింద 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న వారికి నెలకు రూ.1500 నేరుగా ఖాతాల్లో వేస్తాం. ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికీ ఈ పథకం అమలు అవుతుంది. సంపద సృష్టించే మంత్ర దండం టీడీపీ అని చంద్రబాబు నాయుడు అన్నారు.

చైతన్యరథం

# శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత బీఎస్ రావుకి టీడీపీ అధినేత నివాళి



విజయవాడ: శ్రీ చైతన్య విద్యా సంస్థల అధినేత బీఎస్ రావు అకాల మరణం అత్యంత బాధాకరమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలో బీఎస్ రావు భౌతిక కాయానికి చంద్రబాబు నాయుడు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఎస్ రావు విజనరీ ఉన్న వ్యక్తి. సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ శక్తిగా ఎదిగారు. బీఎస్ రావు దంపతులు డాక్టర్లుగా ఇంగ్లాండ్, ఇరాన్‌లో 12 ఏళ్లు వైద్య సేవలందించారు. పుట్టిన ప్రాంతానికి ఏదైనా చేయాలన్న లక్ష్యంతో విద్యాసంస్థను స్థాపించారు. మహిళల విద్యాభివృద్ధి కోసం మొదట పాఠశాల ప్రారంభించారు. తర్వాత అంచెలం చెలుగా ఎదిగి 21 రాష్ట్రాల్లో 321 జూనియర్ కాలేజీలు, 430 స్కూల్స్ స్థాపించారు. వీటి ద్వారా సుమారు 50 వేల మందికి ఉపాధి కల్పించారు.



1995లో ముఖ్యమంత్రిగా ఉన్నపుడు బీఎస్ రావుతో సహా పలు విద్యాసంస్థల అధినేతల్ని పిలిచి విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ ఇవ్వాలని ప్రోత్సహించాను. ఐఐటీ సీట్లలో గతంలో మనకు కేవలం 2 నుంచి 3 శాతం మాత్రమే వచ్చేవి. కానీ నేడు రెండు తెలుగు రాష్ట్రాలకు ఐఐటీలో 25 శాతం సీట్లు వస్తున్నాయంటే దీనికి ప్రధాన కారణం నాడు బీఎస్ రావు చేసిన కృషి. బీఎస్ రావు వేసిన పునాదిని భావితరాలకు అందేలా శ్రీచైతన్య కుటుంబ సభ్యులు సంస్థను ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు నాయుడు కోరారు.



శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డా.బి.ఎస్.రావు భౌతికకాయానికి నివాళులర్పించిన నారా లోకేష్ దంపతులు.

## చంద్రుని వైపు చక్కగా
# సాగుతున్న ప్రయాణం

భారతదేశపు అంతరిక్ష ఆశల ప్రయాణం 'చంద్రయాన్-3' శుక్రవారం ప్రణాళికమేరకు విజయవంతంగా ప్రారంభమైంది. ముందుగా అనుకున్న ప్రకారం మధ్యాహ్నం 2.35 నిమిషాలకు ఈ బృహత్తర ప్రయోగాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) శ్రీహరికోట వద్ద ఉన్న లాంచ్ సెంటర్ నుంచి ప్రయోగించింది.

బాహుబలిగా పిలవబడే లాంచ్ వెహికల్ ఎల్ వీఎం-3 ఎం4 చంద్రయాన్-3 వ్యోమ నౌకను మోసుకొని నింగిలోకి ఎగిసినప్పుడు దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అనంతరం ప్రారంభ దశలో జరగవలసిన పనులన్నీ అనుకున్నట్లుగా జరగటంతో చంద్రయాన్-3 లాంచ్ విజయవంతమై జాబిలి వైపు ప్రయాణం చక్కగా సాగుతోంది. ఇంధన వినియోగానికి సంబంధించి ఎస్-200 సాలిడ్ బూస్టర్లు, అనంతర లిక్విడ్ ఫ్యూయల్ దశలను దాటి సిఇ-25క్రయోజనిక్ ఇంధన శక్తితో చంద్రయాన్-3 దూసుకుపోతోంది.

భూమికి 3,84,400 కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రగ్రహంపై మన వ్యోమ నౌక అనుకున్న విధంగా క్షేమంగా దిగటానికి 42 రోజుల సమయం పడుతుందని.. అగస్టు 23 లేదా 24న ఇది జరగవచ్చని ఇస్రో శాస్త్రజ్ఞులు తెలియజేశారు. చంద్రుని ఉపరితలంపై సూర్యరశ్మి లభ్యతను దృష్టిలో పెట్టుకుని ఈ తేదీలను నిర్ణయించినట్లు వారుచెప్పారు. కొన్ని కారణాల వల్ల ఇది వీలుకాకపోతే మరుసటి నెల సెప్టెంబర్‌లో చంద్ర యాన్-3 చంద్రుని ఉపరితలానికి చేరవచ్చు.

2019లో ఇస్రో చేపట్టిన చంద్రయాన్-2 చివరి క్షణాల్లో ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై వేగంగా ఢీకొనడంతో ఈప్రయత్నం పాక్షికంగా విఫలమైంది. ఈ అనుభవం నేర్పిన పాఠాలతో చంద్రయాన్-3 విజయం కోసం పటిష్టమైన చర్యలు చేపట్టింది ఇస్రో.

ఇప్పటివరకు చంద్రునిపై తమ వ్యోమ నౌకలను కేవలం అమెరికా, రష్యా, చైనాలు మాత్రమే దించగలిగాయి. వారితొలి ప్రయత్నాల్లో అమెరికా, రష్యాలు కొన్నిసార్లు విఫలంకాగా, కేవలం చైనా మాత్రమే మొదటి ప్రయత్నంలోనే చంద్రుని ఉపరితలంపై తమ వ్యోమ నౌకను సురక్షితంగా దించగలిగింది.

చంద్రయాన్-3లో భాగంగా భారత వ్యోమ నౌకలోని విక్రమ్ ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై సురక్షితంగా దిగి అందులోని ప్రగ్యాన్ రోవర్ బయటికి వచ్చి ఉపరితల పరిస్థితుల పరిశీలన ప్రారంభించినప్పుడు ఈ ప్రయత్నం విజయవంతమవుతుంది.

చంద్రయాన్-3 శుభారంభం పట్ల భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హర్షాతిరేకాలు వ్యక్తంచేసి ఇస్రో శాస్త్రజ్ఞులు, సాంకేతిక సిబ్బందిని అభినందించారు.

ఈలోగా.. చైనా బుధవారం మరో ఖ్యాతి గడించింది. ప్రైవేట్ రంగంలో మిథేన్ లిక్విడ్ ఆక్సిజన్ ఇంధనంగా ఝుక్ -2 రాకెట్‌ను కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. కాలుష్యాన్ని కలిగించని, తక్కువ ఖర్చుతో కూడిన రాకెట్ల వినియోగానికి అత్యంత అనువైన మిథేన్ ఇంధనాన్ని వాడటం ప్రపంచంలో ఇదే మొదటిసారి.

# రాష్ట్ర భవిత మహిళల చేతుల్లోనే



### వాలంటీర్లు రాజకీయం చేయవద్దు

రాష్ట్రంలో వాలంటీర్లకు నేను ఒక్కటే చెపుతున్నా... మీరు రాజకీయం చేయకండి.. సైకో చెప్పిన పనులు చేయకండని చంద్రబాబు హితవు పలికారు. వాలంటీర్లు ఇళ్లలోకి చొరబడుతున్నారని తెలిసింది. ప్రజల వ్యక్తిగత వివరాలు తెలుసుకుంటున్నారు...ఏంటీ వ్యవహారాలు జగన్ రెడ్డీ? చెప్పుతో కొట్టేవారు లేక ప్రజలను ఇలాంటి ప్రశ్నలు అడుగుతున్నారు. వ్యక్తిగత అంశాలపై ఆరా తీస్తున్నారు. ఆడపిల్లల వ్యక్తిత్వంపై నీచంగా మాట్లాడే, పోస్టులు పెట్టే వైసీపీ నేతలకు దీటుగా సమాధానం చెప్పండి. సోషల్ మీడియాలో మిమ్మల్ని ఏమన్నా అంటే చెప్పు చూపించండి. మీ చెప్పు ఫోటో తీసి వారికి పంపండి. తప్పు చేసిన ప్రతి వైసీపీ నేతనూ బోనెక్కిస్తా. మీ తప్పులకు వడ్డీతో సహా చెల్లిస్తా.

మహిళల జీవితాలు మార్చడానికి నాంది మహాశక్తి. జగన్ రెడ్డికి డబ్బు పిచ్చి. దేశంలో డబ్బంతా ఆయనకే కావాలి. మనం మాత్రం తిండి లేకుండా మాడిపోవాలా? కోడికత్తి డ్రామాలు, యాక్షన్లకు కాలం చెల్లింది. 2 కోట్ల 50 లక్షలమంది మహిళలు ముందుకొచ్చి అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి. అన్ని సమస్యలకు పరిష్కారం మహాశక్తి సంకల్పం. మహాశక్తి కంకణం ధరించి 41 రోజులు దీక్ష చేస్తామని సంకల్పం చేయండి. ఇంటింటికీ వెళ్లి మహాశక్తి పథకాలపై వివరించండి. ప్రజలను చైతన్య వంతులను చేయండి. నా ఆడబిడ్డలను ఒక మహాశక్తిగా తయారుచేయాలన్నది నా సంకల్పం. వచ్చే ఎన్నికల్లో మహిళా శక్తి ఏంటో జగన్ రెడ్డికి చూపించాలని చంద్రబాబు నాయుడు అన్నారు. ఇలా ఉంటే ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళా నేతలు ఈ వాహనాల్లో వేలాది గ్రామాల్లో పర్యటించనున్నారు. ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించటంతో పాటు, ప్రత్యేక సమావేశాలు, చర్చా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



చైతన్యరథం

# మహిళలను మోసగించిన జగన్

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి: మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మోసగించారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం మహాశక్తిపై అవగాహన కార్యక్రమం-మహాశక్తి చైతన్య రథయాత్రను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మహానాడు సాక్షిగా చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భవిష్యత్ గ్యారెంటీ పథకాలు ప్రకటించారు. సమాజంలో సగభాగమున్న ఆడపడుచుల గురించి మహాశక్తి పథకం వాటిల్లో అతి ముఖ్యమైనది, ఆ పథకాన్ని ఏపీలో ఉన్న ప్రతిఒక్క ఇంటికి, మహిళకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో నేడు మహాశక్తి చైతన్య రథ యాత్రను ప్రారంభించుకుంటున్నాం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మహిళల హక్కుల గురించి పోరాటం చేశారు. 1982లో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించనంత వరకు మహిళలు వంట ఇంటికే పరిమితం అయ్యారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే మహిళలకు గౌరవం, గుర్తింపు, ఆస్తిలో హక్కులు వచ్చాయి. తరువాత చంద్రబాబు నాయుడు 1995లో ఉమ్మడి ఏపీకి సీఎం అయిన తరువాత ఒక ఉద్యమం రూపంలో మహిళలను చైతన్య పరిచారు. నేడు మహిళలు ఇంత అభివృద్ధి చెందుతాన్నారంటే కారణం టీడీపీనే. జగన్మోహన్‌రెడ్డి అచరణ సాధ్యం కాని హామీలతో ఆడపడుచులను మోసంచేసి, నమ్మించి అధికారంలోకి వచ్చారు. 4ఏళ్లుగా తప్పుడు మాటలు, మాయ మాటలు చెప్పడం తప్ప చేసిందేమీ లేదు. మహిళలకు ఇచ్చిన ఒక్క హామీనైనా జగన్‌రెడ్డి అమలు చేశారా?మహిళలకు రుణాలు మాఫీ చేయలేదు, అమ్మ ఒడిలో ప్రతి ఒక్క విద్యార్ధికి డబ్బులిస్తానని. తరువాత ఇంటికి ఒక్క విద్యార్థికే పరిమితం చేశారు. మద్యపాన నిషేధం అమలు చేయలేదు. జగన్ రెడ్డి దగా బటన్ నొక్కుతున్నారు. ఏ ఒక్కరికీ ఖాతాల్లో డబ్బులు పడటం లేదు. అమ్మ ఒడి బటన్ నొక్కి రెండు వారాలు దాటినా నేటికీ 30శాతం డబ్బులు ఖాతాలో పడలేదు. జగన్‌రెడ్డి ఫేక్ ముఖ్యమంత్రి, అబద్దాల కోరు, నోరు విప్పితే అబద్ధం చెప్పడం తప్పా ఇంకేమి చేతకాదు. అందుకే మహిళలందరికీ అండగా ఉండాలని, వారి గౌరవాన్ని పెంచాలని, మీ కుటుంబాలకు అండగా నిలవాలని తల్లికి వందనం, ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు పథకాలను మహిళలకు ఇస్తున్నారు. ఈ పథకాలను ప్రతి ఒక్కరు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి. జగన్‌రెడ్డి అప్పులు చేసి పథకాలు ఇస్తున్నారని మళ్లీ మీరు అప్పులు చేస్తారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నాడు 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడు కనీసం జీతాలకు కూడా డబ్బులు లేవు. కాని ఏడాది తిరగే సరికి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చేసి చూపించారు. మళ్లీ 2014లో రాష్ట్రం విడిపోయి రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్, రాజధాని లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో చంద్రబాబు



సీఎం అయ్యారు. కాని 5 ఏళ్లు ఏ వర్గానికైనా ఇబ్బంది కలిగిందా? మనకు కష్టాలు తెలియకుండా అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. సంపద సృష్టించడం దానిని ప్రజలకు పంచడం తెలిసిన నాయకుడు చంద్రబాబు.

## సంక్షేమానికి చిరునామా టీడీపీ: వంగలపూడి అనిత




మహిళా శక్తిని బయటకు తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్, టీడీపీదేనని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మహిళాశక్తిని మహాశక్తిగా మార్చేందుకు 40 ఏళ్ల క్రితమే టీడీపీ అంకురార్పణ చేసింది. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు ఇచ్చిన ఘనత టీడీపీది. వైసీపీ మహిళా నేతలువారి తండ్రి ఆస్తిలో సమానవాటా తీసుకుంటున్నారంటే అది టీడీపీ పెట్టిన భిక్ష. సంక్షేమానికి చిరునామా టీడీపీ. ఎవరి సంక్షేమ పథకాలు కాపీ కొట్టాల్సిన అవసరం టీడీపీకి లేదు. మహిళల స్వయం శక్తికి కృషిచేసిన ఘనత చంద్రబాబుది. సుమారు 70 లక్షలకు పైగా దీపం కనెక్షన్ల ద్వారా గ్యాస్ సిలిండర్లు చంద్రబాబు ఇచ్చారు. జగన్ పాలనలో మహిళల ఇబ్బందులు చూసి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వాలని చంద్రబాబు సంకల్పించారు. డ్వాక్రా రుణాల పంపిణీ, డ్వాక్రా రుణమాఫీ, ఆర్థిక స్వావలంబన చంద్రబాబు ద్వారానే సాధ్యమైంది. మహిళల భద్రతకు చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. జగన్ ముద్దులు కాస్తా గుద్దులుగా మారాయి. జగన్ అనే సైకో ఎప్పుడు ఈ రాష్ట్రం నుంచి వెళ్లిపోతాడా అని ఎదురుచూస్తున్నారు. సైకో పరిపాలనలో దగాపడ్డ మహిళలు ఎంతోమంది ఉన్నారు.సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి.. మహిళల మాంగల్యాలను 25 వేల కోట్లకు తాకట్టుపెట్టారు. మహిళావర్గం మొత్తం రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నారు.భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో మహాశక్తి పథకాన్ని చంద్రబాబు కానుకగా ఇచ్చారు. అమ్మఒడి ఒక దగా పథకం, ఇంటికి ఒకరికే పరిమితం చేశారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ రూ.15వేలు చంద్రబాబు ఇస్తారు. సంపద సృష్టించే సత్తా చంద్రబాబుకే ఉంది. ఇంటింటికీ కుళాయి ఏర్పాటుతో పాటు ఆర్టీసీ ప్రయాణం కూడా చంద్రబాబు ఉచితం చేస్తారు.

స్త్రీనిధి పేరుతో ప్రతి ఆడబిడ్డకు రూ.1500 ఇస్తారు. మహాశక్తి పథకాన్ని చైతన్య రథయాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేనుపిలుపునిస్తున్నా. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే. 40 రోజుల పాటు 175 నియోజకవర్గాల్లో చైతన్య రథయాత్ర జరుగుతుంది. 7 వేల గ్రామాల్లో చైతన్య రథయాత్ర ద్వారా టీడీపీ మహిళా నేతలు పర్యటిస్తారు. రాఖీ పండుగ రోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇది తెలుగు మహాశక్తి.. ఈ శక్తే మహాశక్తిగా మారి కాలకేయుడిగా మారిన జగన్‌రెడ్డిని గద్దె దింపుతుంది. చంద్రబాబుకు తెలుగు మహాశక్తి అన్ని విధాలుగా అండగా ఉంటుంది. చంద్రబాబు తిరిగి అధికారంలోకి రావడానికి ఈ మహాశక్తే కీలకంగా మారాలని సంకల్పిస్తున్నామని అనిత పేర్కొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అరాచకాలే: పంచుమర్తి అనురాధ

ఆధునిక హైదరాబాద్ సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు.. మహిళలకు ఆస్తి హక్కు మహిళా విశ్వవిద్యాలయాలు, డ్వాక్రా సంఘాలు, మహిళా కండక్టర్లు, చంద్రన్న భీమా, పసుపు - కుంకుమ లాంటి అనేక పథకాలు, కార్యక్రమాలు తెలుగుదేశం పాలనలోనే వచ్చాయని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అరాచకాలే, హత్యాచారాలే. జగన్ రెడ్డి రాష్ట్రంలో మద్యం ఏరులై పారిస్తూ మహిళల తాళిబొట్లు తెంపుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు మహాశక్తి పథకం అమలు చేస్తాం. ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. నిరుద్యోగ భృతి కింద రూ.3



వేలు అందిస్తాం. ఆర్.టి.సీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం.

# చంద్రబాబును కలిసిన ఆరుద్ర



## ఆదుకుంటామని టీడీపీ అధినేత హామీ

అమరావతి: కన్నబిడ్డ ఆరోగ్యం కోసం గత కొంతకాలంగా పోరాడుతున్న కాకినాడకు చెందిన ఆరుద్ర అనే మహిళ శుక్రవారం పార్టీ జాతీయ కార్యాలయంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని కలిశారు. తన బిడ్డ వైద్యం కోసం తన ఆస్తి అమ్ముకునే విషయంలో మంత్రి దాడిశెట్టి రాజా మనుషులు,గన్మెన్‌లు తనకు అడ్డుపడిన విషయాన్ని వివరించారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు కూడా తనకు న్యాయం చేయలేదని చెప్పారు. కన్నబిడ్డ ఆరోగ్యం కోసం గత కొంత కాలంగా పోరాడు తున్న ఆరుద్ర.. తనగోడు ఎవరూ పట్టించుకోవడం లేదని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద గతంలో ఆత్మహత్యా యత్నం చేశారు. న్యాయంకోసం నిరసనలుచేస్తే తమకుటుంబంపై పిచ్చివాళ్లమనే ముద్రవేసి నరకం చూపిస్తు న్నారంటూ చంద్రబాబు వద్ద ఆరుద్ర వాపోయింది. పార్టీ పరంగా అన్నివిధాలా అండగా ఉంటామని చంద్రబాబు ఆమెకు హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తే సహించను

మంగళగిరి: తెలుగుదేశం పార్టీ లక్ష్యంగా నలభై ఏళ్లుగా సాగుతున్న నిరాధార ఆరోపణలు, అసత్యాల దాడులను ఇక మీదట సాగనివ్వబోనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరక్టర్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీతలపై మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు దాఖలు చేసిన లోకేష్, శుక్రవారం వాంగ్మూలం నమోదుకి హాజరయ్యారు. అనంతరం మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్లో మీడియాతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2008లో నా చదువు, ఫీజులపై అడ్డగోలు ఆరోపణలు చేశారు. కాలేజీ ఫీజు చెల్లించిన మా బ్యాంకు ఖాతాల వివరాలు, రశీదులు ఆధారాలతో సహా నిరూపించాం. అంతటితో ఆగని కాంగ్రెస్ నేతలు నా వ్యక్తిగత జీవితంపై ఆరోపణలు గుప్పించారు. నాకు రెండో పెళ్లి అయ్యిందని, ఇంకో అబ్బాయి ఉన్నాడని..దారుణమైన తప్పుడు ప్రచారం చేశారు. ఇదంతా నేను ప్రత్యక్ష రాజకీయాలకి రాకుండా ముందే మొదలు పెట్టారు. నాడు కాంగ్రెస్ మొదలుపెట్టిన ఈ ఫేక్ ప్రాపగాండాని, ఆ తరువాత వైకాపా అందిపుచ్చుకుంది. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన నుంచీ వైకాపా నన్ను బాడీ షేమింగ్ చేస్తూ, లేని ఫోటోలు మార్ఫింగ్ చేశారు. నా విద్యాభ్యాసమంతా ఇంగ్లీషు మీడియంలో సాగడంతో తెలుగు మాట్లాడేటప్పుడు ఒక పదం అటు ఇటు అనడం వల్ల వాటినే భారీ ఎత్తున ట్రోలింగ్ చేశారు, దారుణమైన భాషతో నన్ను అవమానించారు. టీడీపీ సర్కారు అధికారంలోకి వచ్చాక స్కిల్ డెవలప్మెంట్, ఫైబర్‌నెట్, వెంకటేశ్వరస్వామి పింక్ డైమండ్, అమరావతి ఇన్ సైడర్ ట్రేడింగ్, ఐటీ కంపెనీలకి ఇచ్చిన ఇన్సెంటివ్ కుంభకోణం పేరుతో వైకాపా ఆరోపణలు చేసింది. టీడీపీ పాలనలో 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని పుస్తకం వేసి 6 పైసల అవినీతిని కూడా నిరూపించలేని వైకాపా ఇప్పుడు మరో మార్గంలో ఆరోపణలు ఆరంభించింది. టీడీపీ ఓటమి తరువాత కూడా నేనే లక్ష్యంగా వైకాపా చేయనిదుష్ప్రచారం లేదు. ఫోటోలు మార్ఫింగ్, స్పీచ్ ఎడిటింగ్, వీడియోలు ట్యాంపరింగ్ చేస్తున్నారు. జగన్ దళితులకి ఏం పీకారని నేను ప్రశ్నిస్తే..దళితులు ఏం పీకుతున్నారని వీడియో మార్ఫింగ్ చేయడం వైకాపా విషప్రచారానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. వైకాపా కోసం పేటీఎం బ్యాచులు చేస్తున్న ఈ తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టాలనే నిర్ణయించుకున్నానని చెప్పారు. వైకాపా నేతల తప్పుడుప్రచారంపై క్రిమినల్, సివిల్ పరువు నష్టం కేసులు వేస్తున్నానన్నారు. విశాఖ ఎయిర్ పోర్టులో 25 లక్షలు చిరుతిండ్లు నేను భోంచేశానని సాక్షి, డెక్కన్ క్రానికల్, వీక్ పత్రికలలో వేయించారు. దీనిపై నోటీసులు పంపితే వీక్ పత్రిక క్షమాపణలు చెప్పగా సాక్షి, డెక్కన్ క్రానికల్ స్పందించలేదన్నారు. సాక్షిపై 75 కోట్లు, డెక్కన్ క్రానికల్ పై 25 కోట్లు పరువునష్టం దాఖలు చేశానన్నారు. వైకాపా ఎమ్మెల్సీ పోతుల సునీత వ్యక్తిగతంగా నా తండ్రి, తల్లి, భార్య బ్రాహ్మిణి దూషించడంతోపాటు నీతి నిజాయితీగా వ్యాపారాన్ని నడుపుతుంటే సారా వ్యాపారం చేస్తున్నారని..మా అమ్మ, బ్రాహ్మిణి తాగుతారని చెప్పలేని భాషలో ఆరోపించారు. ఆమెకి నోటీసులు పంపితే తీసుకోకపోవడంతో 50 కోట్లకి క్రిమినల్ పరువు నష్టం కేసు దాఖలు చేశానన్నారు.



మా పిన్నమ్మ కంఠమనేని ఉమామహేశ్వరి చావుకి నేనే కారణం అని వైకాపా నేత గుర్రంపాటి దేవేంద్ర రెడ్డి అనేక ఆరోపణలు చేశాడు. నాకు అక్కాచెల్లెళ్లు లేరు, నా పిన్నమ్మ కూతుర్లే నా చెల్లెళు.. వారి పెళ్లిళ్లు నా తల్లి ఒక బాధ్యతగా చేసింది. మా పిన్నమ్మపై ఆస్తి కోసం దాడి చేశానని, సోషల్మీడియాలో గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి పోస్టులు పెట్టాడు. తప్పుడు సర్వే నంబర్లతో తప్పుడు పోస్టులు నాపై పెట్టిన గుర్రంపాటి దేవేందర్ రెడ్డికి నోటీసులు పంపితే.. పిరికి సన్నాసి అవి తీసుకోలేదు. అందుకే రూ.50 కోట్ల పరిహారా నికి పరువునష్టం కేసు వేశాను. 1982 నుంచి ఎన్టీఆర్, చంద్రబాబు, నేను, నా కుటుంబంపైనా పథకం చేస్తున్న ఈ విషప్రచారానికి చెక్ పెట్టాలని ..సివిల్, క్రిమినల్ కేసులు దాఖలు చేస్తున్నానని వివరించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేసేవారిని ప్రచురించేవారిని, ప్రసారం చేసే వైకాపా వాళ్లని, మీడియాని ఎవరినీ వదిలిపెట్టను అని హెచ్చరించారు.

నేను ఏ నాడూ ఒక్క తప్పు చేయలేదు. జగన్ తన తండ్రి అధికారం అడ్డుపెట్టుకుని 43 వేల కోట్లు దోచుకున్నారు. అందుకే ఆయన ఆస్తులు ఈడీ అటాచ్మెంట్లో ఉన్నాయి. జగన్ పై మేము చేసిన ఆరోపణలని సీబీఐ నిర్ధారించింది..మాపై వైకాపా చేసిన ఆరోపణలలో ఒక్కటి కూడా నిరూపించలేకపోయారు.

నా భార్యని, నా తల్లిని, నా కొడుకుని వైకాపా పేటీఎం బ్యాచ్ అవమానించారు.సొంత బాబాయ్‌ని చంపేసి నారాసుర రక్తచరిత్ర అని సాక్షిలో వేశారు. ఈ హత్యకేసులో సీబీఐ జగన్ రెడ్డి తమ్ముడు కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఏ8గా పేర్కొంటూ, చార్జిషీట్లో ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాత్ర ఉందా లేదా తేలాల్సి ఉందని పేర్కొనడం వైకాపా విషప్రచారాన్ని మరోసారి బయటపెట్టింది.

పది ఏళ్లుగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నా. ఆధారాలు లేకుండా ఏ ఒక్కరిపైనా ఒక్క ఆరోపణ చేయలేదు. నేను యువగళం పాదయాత్రలో ఏ వైకాపా ఎమ్మెల్యే ఎంత అవినీతి చేశాడో ఆధారాలతో సహా బయటపెట్టాను. నేను నిరాధార ఆరోపణలు చేయను. దమ్ముంటే నేను బయట పెట్టిన అవినీతిపై స్పందించాలి. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి కోడికత్తి, బాబాయ్ హత్య డ్రామాలాంటివే జగన్‌రెడ్డి మళ్లీ మొదలుపెట్టవచ్చు. రౌడీల చుట్టూ రౌడీలుంటారు.. జగన్ ఓ 420. ఆయన చుట్టూ ఉన్నవాళు 420లే. రెండు ప్రభుత్వ పదవుల్లో ఉండి, తప్పుచేసి నోటీసులు పంపితే తీసుకోలేదంటే గుర్రంపాటి దేవేందర్ రెడ్డి ఎంత తప్పుడు మనిషో అర్థం అవుతోందన్నారు.

ఊరికే ఆరోపణలు చేసి పారిపోతామంటే, ఊరుకోను.. ఆధారాలుంటే రాయండి, మాట్లాడండి.. అసత్యాలు ప్రచారం చేస్తే ఏ ఒక్కరినీ వదిలిపెట్టను. ఏ మీడియాని వదలను. సీఐడీ.. సీఎం ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ గా మారిపోయింది. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచీ తిరుమల తిరుపతి దేవస్థానం అన్నదానానికి దాదాపు రూ.2కోట్ల విరాళం ఇచ్చాం. అలాంటిది మాపై పింక్ డైమండ్ దొంగతనం ఆరోపణలు చేసి పారిపోయారు. నాపై చేసే ఆరోపణలకు ఎన్నోసార్లు నేను సవాల్ విసిరినా, వ్యక్తిగత విమర్శలు చేయడం తప్ప నిరూపించారా అని లోకేష్ సవాల్ విసిరారు.



## కియాతో సంపద సృష్టించాం

### 10 లక్షల కార్ల మైలురాయిపై అభినందనలు



అనంతపురంలోని కియా కార్ల పరిశ్రమ పది లక్షల కార్ల ఉత్పత్తి మైలు రాయిని చేరుకోవడంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. కియా సంస్థకు అభినంద నలు తెలిపారు. రాజకీయ సంకల్పం, సమర్థవంతమైన ప్రభుత్వ విధానాల కారణంగా కియా పరిశ్రమ 2017లో రాష్ట్రానికి వచ్చిందని శుక్రవారం ట్విట్టర్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. కియా పరిశ్రమ ఏర్పాటుతో సంపద సృష్టి జరగడంతో పాటు ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. కియా పరిశ్రమ ద్వారా వేలాది మంది రాయలసీమ యువత స్థానికంగా ఉపాధి పొందడంపై సంతోషం వ్యక్తం చేశారు.

చైతన్యరథం

## రాయలసీమ ప్రాజెక్టుల ముసుగులో

# రూ.900 కోట్ల దోపిడీ నిజమే!

- పాలకుల మౌనం అంగీకారమనే భావించాలా?
- సొమ్ముని దారి మళ్లించి తెలియనట్టు ఉంటామంటే ఊరుకోం
- మా వద్ద ఉన్న ఆధారాల్ని విచారణ సంస్థలకు అందిస్తాం
- కేంద్ర ప్రభుత్వ సంస్థలు పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీల పాత్రపైనా అనుమానం
- పీఏసీ ఛైర్మన్, పయ్యావుల కేశవ్



అమరావతి: కరువు నివారణ ముసుగులో, రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.900 కోట్లను కాంట్రాక్ట్ సంస్థలకు, అప్పనంగా దోచిపెట్టిందని, రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్ట్ కార్పొరేషన్ పేరుతో తీసుకొచ్చిన అప్పులతో ప్రాజెక్టులు నిర్మించకుండా, నేరుగా ప్రైవేట్ కంపెనీలకు మళ్లించడంపై జగన్మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని పీఏసీ (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ) ఛైర్మన్ పయ్యావుల కేశవ్ నిలదీశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ వ్యవహారంపై నిన్ననే నేను మీడియాతో మాట్లాడాను. 24 గంటలు దాటినా నేను లేవనెత్తిన ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. ప్రభుత్వ మౌనాన్ని ఏ రకంగా అర్థం చేసుకోవాలి? మౌనం అంగీకారమనే ప్రజలంతా భావించాలా? ఇరిగేషన్ శాఖామంత్రి అంబటి రాంబాబు ఉదయం మీడియాతో మాట్లాడారంటే వేచిచూశాం. కానీ ఆయన అనర్గళంగా ప్రతిపక్ష పార్టీలు, నేతల్ని తిట్టారు కానీ, రూ. 900 కోట్లు ఏమయ్యాయనే దానిపై మాట్లాడలేదన్నారు.

### ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు

ప్రభుత్వ కార్పొరేషన్లలోకి రావాల్సిన రూ. 900 కోట్ల నిధులు ప్రైవేట్ కంపెనీలకు వెళితే, ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని కేశవ్ అన్నారు. అదే రూ. 900 కోట్ల నిధులు సక్రమంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చుపెట్టిఉంటే, రాయలసీమలోని ప్రాజెక్టులు మొత్తం పూర్తై, సీమ ప్రజలకు మేలు జరిగేది. అన్నమయ్య ప్రాజెక్ట్‌కి గేట్లు పెట్టడం సహా, హంద్రీనీవా, గాలేరు- నగరి, భైరవానితిప్ప, పేరూరు ప్రాజెక్టులతో పాటు, మైక్రో డ్రిప్ ఇరిగేషన్ స్కీమ్ ప్రజలకు అందుబాటులోకి వచ్చి, లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేవి. రాయలసీమకు జరగాల్సిన మేలు జరగకపోగా, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన సొమ్ము ప్రైవేట్ కంపెనీల పరమైతే ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించకపోవడం సిగ్గుచేటు. ఎక్కడ ఖర్చుపెట్టారో, దేనికి ఖర్చుపెట్టారో తెలియని పరిస్థితుల్లో 900కోట్లు మాయమైతే పాలకులు చోద్యం చూడటం సిగ్గుచేటు. ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వదిలేసి, ఏ మాత్రం ముందుకు సాగవని తెలిసిన ప్రాజెక్టుల్ని నిర్మిస్తామని చెప్పి 900 కోట్లు కొట్టేయడం దుర్మార్గం. దీని వెనకభారీ కుట్ర ఉంది. భారీ అవినీతి జరిగింది. ఈ వ్యవహారంలో కేంద్రప్రభుత్వ సంస్థలైన పీ.ఎఫ్.సీ, ఆర్.ఈ.సీ లుకూడా పాత్రధారులే. రాష్ట్రప్రభుత్వం తోపాటు, ఆయా కేంద్ర ప్రభుత్వసంస్థలపై కూడా సీబీఐ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రధాన ప్రతిపక్షం రూ. 900కోట్ల కుంభకోణం లేవనెత్తితే, అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్న భయంతోనే ప్రభుత్వం స్పందించడం లేదని అర్థమవుతోంది. వాస్తవాలు ప్రజలకు తెలియకుండా చేయాలన్న దురాలోచనలో ప్రభుత్వం ఉందని అర్థమైంది. రూ. 900 కోట్ల నిధుల మళ్లింపుపై వైసీపీ ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. లేకుంటే మేమే దీనికి సంబంధించిన పూర్తివివరాలు సేకరించి, విచారణ సంస్థలకు అప్పగించాల్సి ఉంటుందని కేశవ్ హెచ్చరించారు.

### జగన్‌కు ఏటీఎంలుగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు


రాయలసీమ ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వంలో పెద్దఎత్తున దోపిడీ జరుగుతోందని కేశవ్ ఆరోపించారు. రాయలసీమ ప్రాజెక్టులు జగన్మోహన్‌రెడ్డికి ఏటీఎంలుగా మారాయనే చెప్పాలి. నీళ్లకోసం సాగు విస్తీర్ణం పెంచుకోవడానికి సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న సీమ రైతులకు జగన్ కన్నీళ్లే మిగిల్చారు. ఈ ముఖ్యమంత్రి, ప్రభుత్వం తమ పరిధిలోని సాగునీటి కాలువల్లోని మట్టిని కూడా తీయరని సీమ రైతాంగానికి బోధప డింది. సీమలోని ఒక్కసాగునీటి ప్రాజెక్టులో కూడా నాలుగున్నరేళ్లలో జగన్మోహన్‌రెడ్డి ఎక్కడా తట్టమట్టి తీయించలేదని కేశవ్ అన్నారు.

### పేదల భూములు ఎప్పుడో వైసీపీ నేతల చేతుల్లోకి వెళ్లిపోయాయి

నాలుగేళ్ల పాటు ఏమీ పట్టించుకోకుండా, ఇప్పుడు అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు వైసీపీ ప్రభుత్వం సిద్ధమైంది అంటే దానివల్ల అధికార పార్టీనేతలకు లబ్ధికలుగుతుంది తప్ప, పేదలకు కాదని కేశవ్ అన్నారు. గతంలో శాసనసభలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. ఇడుపులపాయలోని అసైన్డ్ భూములపై అసెంబ్లీలో పెద్ద చర్చ జరిగినప్పుడు, ఆ భూములు ఏ కుటుంబం అధీనంలో ఉన్నాయో ప్రజలకు తెలిసింది. నాలుగేళ్లనుంచి వైసీపీ నేతలు డీ ఫామ్ పట్టాభూములు, అసైన్డ్ భూములు, నిషేధిత భూముల్ని కబ్జాచేసి, అగ్రిమెంట్లు రాసి పెట్టుకున్నారు. ఎప్పుడెప్పుడు వాటిని తమ పరం చేసుకుందామా అని వారంతా ఎదురుచూస్తున్నారని గ్రహించిన ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణ అంటోంది. పేదల భూములు ఎప్పుడో వైసీపీ పెత్తందారుల చేతుల్లోకి వెళ్లిపోయాయని పయ్యావుల కేశవ్ స్పష్టంచేశారు.

## వేలకోట్లు కొట్టేయడానికే ఇసుక తవ్వకాలపై ఎన్.జీ.టీ ఆదేశాలను తుంగలో తొక్కారు

రాష్ట్రంలో భారీస్థాయిలో ఇసుక తవ్వకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఓ వ్యక్తి కోర్టుని ఆశ్రయిస్తే, దానిపై సుప్రీంకోర్టు నేడు తీర్పు వెలువరించిందని కేశవ్ చెప్పారు. రాష్ట్రంలో జరిగే ఇసుక తవ్వకాల్లో యంత్రాలు వాడటానికి వీల్లేదని, మనుషుల తోనే ఇసుక తవ్వకాలు జరిపించాలని రెండేళ్ల క్రితం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్.జీ.టీ) ఆదేశించింది. కానీ జగన్మోహన్ రెడ్డి, ఆయన ప్రభుత్వం ఎన్.జీ.టీ ఆదేశాలను తుంగలోతొక్కి, నెలకు దాదాపు రూ.300కోట్ల దోపిడీని యథేచ్ఛగా కొనసాగించిం ది. నెలకు రూ.300 కోట్లు అంటే సంవత్సరానికి రూ.3,600కోట్లు.. అలెక్కన ఈనాలుగేళ్లలో దాదాపు రూ.15వేల కోట్ల సొమ్ము తాడేపల్లి ఖజానానాకు చేరింది. ఇసుక దోపిడీ కొనసాగించాలి. వేలకోట్లు కొట్టేయాలన్న దురుద్దేశంతో ఏపీ ప్రభుత్వం, ఎన్.జీ.టీ ఆదేశాలపై సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. ఎన్.జీ.టీ ఆదేశాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం సాగించిన ఇసుక దోపిడీని సుప్రీంకోర్టు కూడా తప్పుపట్టింది. రెండేళ్లుగా ఎన్.జీ.టీ ఆదేశాలను జగన్, ఆయన ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలి. కేవలం ఇసుక దోపిడీ కోసం, వేలకోట్ల ప్రజల సొమ్ము కొట్టేయడానికే అని స్పష్టమవుతోంది. ఇసుక అమ్మకాలపై వచ్చే ఆదా యాన్ని వదులుకోవడానికి ఇష్టపడకనే జగన్ ప్రభు త్వం ఎన్.జీ.టీ ఆదేశాలను ధిక్కరించింది. ఎన్.జీ. టీ ఆదేశాలను ఏపీప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలోని ఇసుక హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైలకు తరలిపోతోం ది. ఏపీ ఇసుక వైసీపీ ప్రభుత్వానికి ఏటీఎంగా మారబట్టే, ఎన్.జీ.టీ ఆదేశించినా ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయలేదు.



## బీఎస్ రావుకు నివాళులర్పించిన ప్రత్తిపాటి

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ, తాడిగడప నందు చైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ బీ.ఎస్‌రావు పార్థివ దేహానికి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఘన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో చైతన్య విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యక్తి బి.ఎస్ రావుని కొనియాడారు. రావు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పుల్లారావు పేర్కొన్నారు.

చైతన్యరథం

# ఎడాపెడా అరెస్టులు కుదరవ్!

**చట్టం ఏం చెబుతోంది? టిడిపి న్యాయ విభాగం**

- **అరెస్టుకు కారణాలు చూపి పోలీసులు మెజిస్ట్రేట్ అనుమతి తీసుకోవాలి**
- **బెయిల్ విషయంలో దిగువ కోర్టులు సుప్రీం కోర్టు ఆదేశాలను పాటించాలి**
- **పోలీసులకు, దిగువ కోర్టులకు రాష్ట్ర హైకోర్టు సూచనలు**

ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ వారి ధన, మాన, ప్రాణ రక్షణకు భరోసా కల్పించాల్సిన రాష్ట్ర పోలీసులు చట్టాలు, రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేయటం నిత్యకృత్యమైంది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినుంచి పోలీసుల ఆగడాలు మితిమీరాయి. ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సహేతుకంగా విమర్శించే హక్కు ప్రజలకున్నా అలా చేసినవారిని అకారణంగా అరెస్టులు చేస్తూ వారి గొంతులు నొక్కటమే నేడు పోలీసుల ప్రధాన కర్తవ్యమైంది. ఈ దుర్మార్గపు ప్రక్రియలో భారత రాజ్యాంగం పౌరులకిచ్చిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతోంది. ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను హరించివేసి ఒక భయానక వాతావరణంలో తమ ఇష్టారీతిన అవినీతి, దోపిడి పాలనను కొనసాగించటానికి జగన్ ప్రభుత్వం కంకణం కట్టుకుంటే పోలీసు యంత్రాంగం దానికి సహకరించటం తీవ్ర ఆందోళనకరమైన విషయం. మరోపక్క, దిగువ న్యాయస్థానాలు రిమాండ్, బెయిల్ విషయాల్లో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో చేసిన మార్గదర్శకాలను పాటించకపోవటం అంతే బాధాకరం.

ఈ నేపథ్యంలో రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ జూన్ 19, 2023న అరెస్టు, బెయిలుకు సంబంధించి సుప్రీం కోర్టు మార్గదర్శకాలను తూ.చ తప్పకుండా సంబంధిత వ్యవస్థలు పాటించాలని ఉత్తర్వులు జారీ చేశారు. సత్యేంద్రకుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఆ ఉత్తర్వుల్లో పొందుపరిచారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అరాచక ధోరణి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరింత పెరిగే అవకాశం ఉన్నందున అరెస్టు, బెయిలుకు సంబంధించిన మార్గదర్శకాలను తెలుసుకోవటం ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారికి, ప్రజాస్వామ్య ప్రేమికులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

## సుప్రీంకోర్టు మార్గదర్శకాల సారాంశం:

1. నేరాలు నాలుగు రకాలుగా వర్గీకరించబడ్డాయి
   ఎ- కేటగిరిలో 7 సం.లు లేదా తక్కువ శిక్ష విధించదగిన నేరాలు.
   బి- కేటగిరిలో మరణ శిక్ష, యావజ్జీవ శిక్ష లేదా 7 సం.లు కంటే ఎక్కువ శిక్ష విధించదగిన నేరాలు.
   సి- కేటగిరిలో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల చట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం, చట్ట వ్యతిరేక కార్యక్రమాల నిరోధక చట్టం, కంపెనీ చట్టం తదితర ప్రత్యేక చట్టాల క్రింద బెయిల్ కోసం కఠిన నిబంధనలు కలిగి ఉన్న నేరాలు.
   డి- కేటగిరిలో ప్రత్యేక చట్టాల పరిధిలోకి రాని ఆర్థిక నేరాలు.
2. పైన పేర్కొన్న వివిధ రకాల నేరాల విషయంలో బెయిల్ గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు...
   I. ఎ-కేటగిరి నేరాల విషయంలో ముద్దాయిని అరెస్ట్ చేయరాదు. అయితే.. విచారణాధికారి ఎప్పుడు పిలిచినా విచారణకు ముద్దాయి సహకరించవలెను.
   II. ఛార్జిషీటు దాఖలు చేసి, కోర్టు సమన్లు జారీ చేసిన తరువాత ముద్దాయి తనంతట తానుగాని లేదా న్యాయవాది ద్వారాగాని కోర్టుకు హాజరవ్వాలి. అలా అవ్వకపోతే మొదటిసారిగా సదరు న్యాయమూర్తి బెయిలబుల్ వారంట్ జారీ చేస్తారు. అప్పుడు కూడా హాజరుకాకపోతే నాన్ బెయిలబుల్ వారంట్ జారీ చేస్తారు.
   III. బి, సి, డి కేటగిరి కేసుల్లో ముద్దాయి హాజరైన తరువాత బెయిల్ దరఖాస్తును కోర్టు ప్రక్రియ ప్రకారం మెరిట్స్ మీద న్యాయమూర్తి గారు నిర్ణయం తీసుకోవాలి.



3. ముద్దాయి విచారణకు సహకరించకపోయినా, విచారణాధికారి వద్ద హాజరు కాకపోయినా, సమన్లకు సమాధానం ఇవ్వకపోయినా, ఏదైనా ముద్దాయి దగ్గర నుండి రికవరీ చేయడానికి తదుపరి దర్యాప్తు కావాలని మరియు ముద్దాయిని విచారించాలంటే అతను జుడిషియల్ కస్టడీలో ఉండాలని న్యాయ స్థానం భావించినప్పుడు ముద్దాయికి బెయిలు సౌకర్యం కలగదు.
4. న్యాయస్థానంలో ఛార్జిషీటు దాఖలు చేసిన తరువాత కూడా నిందితుడిని అరెస్ట్ చేయవచ్చు.
5. నికేష్ తారాచంద్ షా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం కోర్టు బెయిల్ అనేది హక్కు అని జైలు అనేది మినహాయింపు అని అభిప్రాయ పడుతూ నేరారోపణ తరువాత తగిన విధంగా విచారించి దోషిగా నిర్ధారించబడే వరకు ముద్దాయి నిర్దోషి అని స్పష్టం చేసింది.
6. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973లోని సెక్షన్ 41(1) ప్రకారం పోలీస్ అధికారి నిందితుడిని తన ఎదుట హాజరు కావాలని ఆదేశాలు జారీచేయాలి. నిందితుడు నోటీసు నిబంధనలకు లోబడి ఉంటే అతనిని అరెస్ట్ చేయకూడదు. అరెస్ట్ అవసరమని పోలీసు అధికారి భావించినప్పుడు, మెజిస్ట్రేట్ యొక్క పర్మిషన్ తీసుకోవాలి.
7. సి.ఆర్.పి.సి. 41(1)(బి)(ఇ) సబ్ క్లాజ్ (ఇఇ) ప్రకారం అరెస్టు తప్పనిసరిగా చేయవలసి వస్తే, పోలీస్ అధికారి ఎందుకు అరెస్టు చేస్తున్నాడో తప్పనిసరిగా చెక్ లిస్ట్ రూపంలో కారణాలు రికార్డు చేయాలి. ఆ కారణాలు నిర్దిష్టంగా ఉండాలి.

మెజిస్ట్రేట్ - రిమాండు ఉత్తర్వులు, షరతులు

8. సి.ఆర్.పి.సి. సెక్షన్ 167 ప్రకారం మెజిస్ట్రేట్ ఎవరినైనా రిమాండ్ కు పంపేముందు అరెస్టు చట్టబద్ధమైందా లేదా అనేది చూడాలి మరియు ముద్దాయికి రాజ్యాంగం ప్రసాదించిన హక్కులన్నీ విచారణాధికారి గౌరవించారా లేదా అని పరిశీలించాలి.
9. సి.ఆర్.పి.సి. సెక్షన్ 167 క్లాజ్ 2 ప్రకారం 60 రోజుల్లో (కొన్ని కేసుల్లో 90 రోజులు) చార్జిషీట్ దాఖలు చేయకపోతే న్యాయస్థానం విధిగా బెయిల్ మంజూరు చేయాలి.
10. ముద్దాయికి సమాజంలో పరపతి ఉందని, అతను పారిపోవడానికి అవకాశం లేదని, కోర్టు సంతృప్తి చెందితే అతనిని వ్యక్తిగత బాండ్ పై విడుదల చేయవచ్చు అతని నివాసము, ఉద్యోగ స్థితి, ఆర్థిక పరిస్థితి, అతని కుటుంబ సంబంధాలు, కీర్తి, ద్రవ్య స్థితి, ముందస్తు నేర చరిత్ర, సంఘంలో బాధ్యతాయుతమైన సభ్యుల గుర్తింపు (అతని కోసం హామీ ఇచ్చే వారు), చార్జ్ చేయబడిన నేరం యొక్క స్వభావములను పరిగణనలోకి తీసుకుని ముద్దాయిని విడుదల చేస్తారు.
11. రెగ్యులర్ బెయిల్ దరఖాస్తులను రెండు వారాలలోపు, యాంటిసిపేటరి బెయిల్ ను ఆరు వారాల లోపు పరిష్కరించాలి.
12. దర్యాప్తు సంస్థలు సంబంధిత అధికారులు సి.ఆర్.పి.సి. సెక్షన్ 41 మరియు 41ఎ మార్గ దర్శకాలను తూచా తప్పకుండా పాటించాలి. ఉల్లంఘన జరిగితే సదరు అధికారుల మీద చర్యలు తీసుకోవచ్చు.

ఎవరైనా పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసిన సందర్భంలో ఆరోపించబడిన నేరానికి శిక్ష ఏడు సంవత్సరాలలోపు అయితే అభ్యంతరం తెలుపుతూ సెక్షన్ 41-ఎ (సీఆర్పీసీ) నోటీసు ఇచ్చి విచారణ చేయాలని పోలీసు వారిని కోరాలి. దీనికి విరుద్ధంగా అరెస్టు చేసి కార్యకర్తలను అక్రమంగా జైలులో ఉంచినప్పుడు తెదేపా లీగల్ సెల్ వారిని సంప్రదించి పోలీసులపై ఫిర్యాదు చేయాలి. ఈ విషయంలో ఏదైనా సహాయం కావలసినప్పుడు నియోజకవర్గ ఇన్చార్జి ద్వారా కార్యక్రమాల కమిటీ వారికి తెలియజేస్తే మీకు లీగల్ సెల్ వారి నుండి సహాయం అందించబడుతుంది.

తెదేపా లీగల్ సెల్

చైతన్యరథం

# వాలంటీర్ల సేకరించిన ప్రజల సమాచారం ఎవరి దగ్గరుంది?

- జగన్మోహన్ రెడ్డి కోసం పనిచేస్తున్న ఐప్యాక్ సంస్థకు, ప్రజల సమాచారానికి ఉన్న సంబంధం ఏమిటి?
- భవిష్యత్‌లో సమాచార దుర్వినియోగం జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా?
- టీడీపీ అధికార ప్రతినిధులు నీలాయపాలెం విజయకుమార్, ఆనం వెంకట రమణారెడ్డి




**ఉదయగిరి (చైతన్యరథం):** నాలుగేళ్ల నుంచి వాలంటీర్లు సేకరిస్తున్న ప్రజల సమాచారం మొత్తం హైదరాబాద్‌కు చేరిందని, వైసీపీ నేతలు, వాలంటీర్ల సంక్షేమం పేరుతో ప్రజల నుంచి సేకరించిన వ్యక్తిగత వివరాలు మొత్తం ఏమయ్యాయో, ఎక్కడ దాచారో చెప్పాలని టీడీపీ అధికార ప్రతినిధులు నీలాయపాలెం విజయ్ కుమార్, ఆనం వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా ఉదయగిరిలో యువగళం పాదయాత్ర ప్రదేశంలో వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో కూడా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ విషయమై ప్రభుత్వాన్ని ప్రశ్నించారన్నారు. వాలంటీర్లు సేకరించిన సమాచారం ప్రైవేట్ వ్యక్తులు, కంపెనీల వద్ద ఉందా.. ఉంటే దానికి ఎవరెవరికి యాక్సిస్ ఉందనే వివరాలపై కూడా వైసీపీ ప్రభుత్వం స్పందించలేద న్నారు. వాలంటీర్ వ్యవస్థ ప్రారంభించిన దాదాపు 10నెలల తర్వాత 2020లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో.ఆర్.టీ-16ను విడుదల చేసింది. సదరు జీవోలో మూడు కంపెనీలు కన్సార్టియంగా ఏర్పడి, వాలంటీర్లకు శిక్షణ ఇస్తారని, వారితో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణ కూడా చేస్తారని ఆ జీవోలో ప్రభుత్వం పేర్కొంది. వాలంటీర్లు సేకరించిన వివ రాల్ని భద్రపరిచే పోర్టల్ నిర్వహణను కూడా ప్రభుత్వం ఆ మూడు కంపెనీలకే ఇచ్చింది. వాలంటీర్లు ఏ సమాచారం సేకరిస్తారో, ఆ వివరాల్నీ ఆ మూడు కంపెనీల వద్ద ఉన్నాయి. రామ్ ఇన్ఫో, ఉపాధి టెక్నోసర్వీసెస్, మ్యాక్స్ డిటెక్టివ్ అండ్ గార్డియన్ సర్వీసెస్ అనే మూడు కంపెనీలు కన్సార్టియంగా ఏర్పడి వాలంటర్లు సేకరించిన సమాచారాన్ని తమ గుప్పిట్లో పెట్టుకున్నాయి. ఈ మూడు కంపెనీలను కలిపే ఎఫ్.ఓ.ఏ (ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ) అంటున్నారన్నారు. వాటిలో రామ్ ఇన్ఫో అనేసంస్థ కేవలం పైకి కనిపించేదే. దాని వెనకున్న రెండు కంపెనీలు జగన్మోహన్ రెడ్డికి బాగా తెలిసిన వారివేనన్నారు. ఉపాధి టెక్నోసర్వీసెస్ అనే కంపెనీ నారాయణ చెన్న కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, నారాయణ కల్యాణ్ చంద్రాధర్ రెడ్డిలు నిర్వహిస్తున్నారు. మ్యాక్స్ డిటెక్టివ్ సర్వీసెస్ అనే మరో కంపెనీలో 2022, ఫిబ్రవరి 1వ తేదీన మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లు ఒకేసారి అందరూ మారిపోయారన్నారు. ఇందులో మతలబు ఏమిటి, ఈ మూడు కంపెనీలు కలిసి ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీగా (ఎఫ్.ఓ.ఏ) ఏర్పడటం వెనకున్న రహస్యం ఏమిటని ప్రశ్నించారు.

**భవిష్యత్‌లో సమాచార దుర్వినియోగం జరిగితే ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా?**

ఈ ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా పని చేస్తోంది. గ్రామ, వార్డు వాలంటీర్లు నిత్యం క్షేత్రస్థాయిలో చేసే ప్రతిపనిని పర్యవేక్షించి, వాలంటీర్లు సేకరించే సమాచారం మొత్తం వారినుంచి స్వీకరిస్తోంది. జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటి నుంచి వారు ప్రజలకు సంబంధించి సేకరిస్తున్న వివరాలు మొత్తం ఎఫ్.ఓ.ఏ వద్దే ఉన్నాయి. ఏపీ ప్రజల సమాచారం హైదరాబాద్‌లో ఉండటం వల్ల జరిగే అనర్థాలు ఏమిటో ప్రజలే ఆలోచించాలి. ఈ సమాచారం దుర్వినియోగమైతే ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందా అని విజయ్ కుమార్, రమణారెడ్డి ప్రశ్నించారు.

**వాలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారంతోనే ఓటర్ల జాబితాలో అక్రమాలు**

వాలంటీర్లు సేకరించిన ప్రజల వివరాల్ని కులం, మతం, పార్టీల పరంగా విభజించి, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఓట్లు తొలగిస్తే ఊరుకోబోమని ప్రతిఘటించే వారి ఓట్లను వారి నివాసాలకు దూరంగా ఉండే పోలింగ్ కేంద్రాలకు బదలాయిస్తున్నారు. డమ్మీ డోర్ నెంబర్లతో దొంగఓట్లు సృష్టిం చడం, అర్హుల ఓట్లు తొలగించడం, అంతా వైసీపీ ప్రభుత్వానికి మేలు చేయడంకోసం ఐప్యాక్ సంస్థ చేస్తున్నదే. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఉండే వారిఓట్లు తొలగించి, వచ్చే ఎన్నికల్లో గెలవాలన్నదే వైసీపీ ప్రభుత్వ వ్యూహం. వాలంటీర్ వ్యవస్థద్వారా ఎఫ్.ఓ.ఏ కన్సార్టియంగా ఏర్పడి, ప్రజల సమాచారాన్ని ఐప్యాక్ సంస్థకు అందించి, మొత్తంగా ఒకనెట్ వర్క్‌గా ఏర్పడి ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారు. వాలంటీర్ వ్యవస్థకు మేము వ్యతిరేకం కాదు.. కానీ వారు సేకరించే సమాచారం పక్కదారి పడుతుందని తెలిసీ, ప్రభుత్వం చెప్పిందల్లా చేయడాన్నే తప్పుపడుతున్నామని విజయ్ కుమార్, రమణారెడ్డి అన్నారు.

# మిషన్ రాయలసీమ కరపత్రాలు విడుదల






**అమరావతి (చైతన్యరథం):** రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి సీమను అభివృద్ధిబాట పట్టించేందుకు హామీ ఇస్తూ... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో రాయలసీమ ప్రాంతానికి ఒక ప్రణాళిక ప్రకారం ఏం చేస్తామో చెప్తూ యువగళం పాదయా త్రలో భాగంగా యువ నాయకుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన మిషన్ రాయలసీమ హామీ కరపత్రాలను సీమ వ్యాప్తంగా ఆయా పార్లమెంట్ కార్యాలయాల్లో టీడీపీ తెలుగు యువత నేతలు శుక్రవారం విడుదల చేశారు.

రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి సీమను అభివృద్ధి బాట పట్టించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. టీడీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఐదేళ్లలో రాయలసీమ ప్రాంతానికి ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తామని లోకేశ్ ఇప్పటికే హామీ ఇచ్చారు. ప్రజలకు ఏం చేస్తామో చెప్తూ యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీలను కరప్రతాల ద్వారా వివరించబోతున్నారు. ఈ నెల 15న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులు ఈ కరప్రతాలు విడుదల చేస్తారని, 17నుంచి ప్రతి అసెంబ్లీలో మిషన్ రాయలసీమపై ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించనున్నారు.



చైతన్యరథం

# రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశం భరోసా

**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ భరోసా ఇస్తోందని పార్టీ నేతలు ఉద్ఘాటించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న చైతన్య రథయాత్రలు శుక్రవారం మచిలీపట్నం, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల్లో జరిగాయి. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళా సంక్షేమ కోసమే పని చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళాలోకం తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపు ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

**జోన్-3లో..**

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ జోన్-3లో టీడీపీ చైతన్య రథయాత్ర శుక్రవారం కృష్ణా జిల్లా మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని పామర్రు నియోజకవర్గంలో నిర్వహించారు. నియోజకవర్గం ఇంచార్జి వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్షుడు సారథ్యంలో పామర్రు మండలం మంటాడ గ్రామంలోని వెంకటేశ్వర దేవస్థానంలో ప్రతేక పూజలు నిర్వహించి అనంతరం బస్సు యాత్ర ప్రారంభించారు అక్కడనుండి నిమ్మకూరులో తెలుగుదేశం పార్టీ హయాంలో కొంతమేర పనులు మొదలు పూర్తి చేసిన బెల్ కంపెనీ వద్ద సెల్ఫీ తీసుకొని, ఎన్టీఆర్ దంపతుల విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం క్రోసూరు గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు, పాడైపోయిన రహదారుల వద్ద సెల్ఫీ తీసుకొని మొవ్వ గ్రామంలో పర్యటించి అక్కడ ఉన్న మహానుభావుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అనంతరం కూచిపూడి కళాక్షేత్రాన్ని సందర్శించి అక్కడ సెల్ఫీ తీసుకున్నారు కృష్ణాపురం, వీరంకి లాకుల గ్రామంలో పర్యటించి కపిలేశ్వరపురం గ్రామంలో బహిరంగ సభ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమా, పెనమలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యులు బోడె ప్రసాద్, గుడివాడ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, నియోజకవర్గ నేతలు జువ్వది రాంబాబు, పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్, పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వెధవ్యాస్, రాష్ట్ర కార్యనిరవాహక కార్యదర్శ కొనకళ్ళ జగన్నాధరావు, రాష్ట్ర కార్యనిరవాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర కార్యనిరవాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం, నిమ్మగడ్డ సత్యసాయి, పులి కిరణ్ బాబు, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ఈడే ఫకీర్, రాజుల పాటి ప్రవీణ్ కుమార్, కొల్లూరు బాపూజీ, చలసాని రమేష్ చౌదరి, రాంబాబు మసిముక్కు వీరపనేని శివరాంప్రసాద్, లుక్క రేణుకరావు, ఖాజా విజయలక్ష్మి, చెన్నుపాటి వేణు, గుమ్మడి నాగబాబు, మైనేని ఇంద్ర, చెమిటి ఉమా, వీరంకి అరుణకుమారి, లక్ష్మీ నాంచారమ్మ, పువ్వాడ ఉషారాణి, గోలి సింహాచలం, పాలడుగు మాధవి తదితరులు పాల్గొన్నారు.

**జోన్-4లో..**

వైసీపీ పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, అన్నీ వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వటం తెలుగుదేశంతోనే సాధ్యమని తిరుపతి పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు జి నరసింహ యాదవ్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మానూరు సుగుణమ్మ అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నియోజకవర్గంలో నాయకులు పర్యటించి తిరుపతిలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల సెల్ఫీలు తీసుకుంటూ, తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. మహాశక్తి ద్వారా ఆడబిడ్డ నిధి పథకం పేరుతో 18 నుండి 59 సంవత్సరాలు ఉన్న మహిళలకు ప్రతి నెలా 15 వందల రూపాయలు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది చదువుతున్న పిల్లలున్నా ప్రతీ ఒక్కరికి 15 వేల రూపాయలు, దీపం పథకం పేరుతో ఉచితంగా ఏటా 3 గ్యాస్ సిలిండర్లు, అక్క చెల్లెమ్మలందరికి ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను తెలుగుదేశం పార్టీ మహిళల సంక్షేమం కోసం ప్రకటించిందన్నారు. నాడు స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తే, అనంతరం చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాల ఏర్పాటు తెలుగుదేశం హయాంలోనే జరిగాయని గుర్తు చేశారు. తెలుగుదేశం మహిళా సంక్షేమ ప్రభుత్వం అని, రాబోయే ఎన్నికల్లో మహిళాలోకం తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తారని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశంతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, పార్టీ నాయకులు నల్లారి కిషోర్ కుమార్, బచ్చా చంగల్ రాయలు, బాలయ్య యాదవ్, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పాశం సునీల్ కుమార్, శ్రీకాళహస్తి నేత ఎస్సీవి నాయుడు, మాజీ మంత్రి పరసారత్నం, పార్లమెంట్ పరిధిలో రాష్ట్ర, జిల్లా అనుబంధ కమిటీలు, తిరుపతి టౌన్ పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జిలు, నాయకులు పాల్గొన్నారు.





## నేటి (15-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రలు

**జోన్-1:** శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని పాతపట్నం నియోజకవర్గం బొంతు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, కల్లాట గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-2:** నర్సాపురం పార్లమెంట్‌లోని నర్సాపురం నియోజకవర్గం అంబేద్కర్ సెంటర్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-3:** మచిలీపట్నం పార్లమెంట్‌లోని అవనిగడ్డ నియోజకవర్గం శ్రీకాకుళం గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4:** తిరుపతి పార్లమెంట్ లోని శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట ఈనాడు కార్యాలయం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.



**జోన్ -5..**

బనగానపల్లెలో ఉత్సాహంగా ప్రారంభమైన బస్సు యాత్ర. బనగానపల్లె టీడీపీ ఇన్‌ఛార్జ్ బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బస్ యాత్రలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు. మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. సంపద సృష్టించడం దాన్ని పేదలకు పంచడం విజనరీ నాయకుడు చంద్రబాబుకు తెలిస్తే... రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడం, దోపిడీలు, దౌర్జన్యాలు, జగన్ రెడ్డికి తెలుసున్నారు. అభివృద్ధి నిరోధకుడిగా జగన్ చరిత్రకు ఎక్కాడని, చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి దేశంలో ఏరాష్ట్రంలో లేడన్నారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే అది ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జనార్ధన్ రెడ్డి కోరారు. అంతక ముందు బనగానపల్లెలో మార్కెట్ వద్ద టీడీపీ నేతలు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అనంతరం పట్టణం నుంచి బైక్ ర్యాలీ చేపట్టి పలుకూరు రోడ్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మంద్ర శివానందరెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, బనగానపల్లి పరిశీలకుడు బాజీ చౌదరి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, ఎం.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వలసల రామకృష్ణ, వి.రామచంద్రరావు, ఏవీఆర్ ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ అర్గనైజింగ్ సెక్రటరీ జయ సూర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయం

చైతన్యరథం

# అక్రమ ఇసుక నిల్వలపై దేవినేని ఆగ్రహం

- జగన్ సర్కార్‌కు మాజీ మంత్రి దేవినేని ఉమ సెల్ఫీ ఛాలెంజ్
- నెలకి తాడేపల్లి ప్యాలెస్‌కు వెళుతున్న రూ.21 కోట్ల ఇసుక నగదు
- బహిరంగంగా ఇసుక గుట్టలు పోసి అమ్ముకుంటున్న జగన్
- అధికారంలోకి రాగానే ఇసుక డంపింగ్‌యార్డు తొలగిస్తామని దేవినేని హామీ



**మైలవరం (చైతన్యరథం):** మైలవరంలో జగన్ సర్కార్‌కు మాజీ మంత్రి, టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఇసుకను గుట్టలు గుట్టలుగా నిల్వ చేసి అమ్మకాలు చేయడంపై మాజీ మంత్రి దేవినేని ఉమ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు మూడు కోట్ల రూపాయలు నాబార్డు నిధులతో ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని కట్టడానికి శంకు స్థాపన చేస్తే ఈ నాలుగేళ్లుగా పనులు చేయకుండా ఆపేశారని మండిపడ్డారు. ఇప్పుడు అ భవనం తాము కట్టామని గొప్పలు చెప్పు కుని సిగ్గు ఎగ్గు లేకుండా శిలాఫలకాలు వేసుకుంటున్నారని విరుచుకు పడ్డారు. బహిరంగంగా ఇసుక గుట్టలు పోసి అమ్ము కుంటున్నార న్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషంట్స్ మీదకు ఇసుక వస్తుందని.. ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్లోకి ఇసుక వస్తుంటే తమరు దోచుకోవటానికి ప్రాధాన్యత ఇస్తున్నారని టీడీపీ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలకి రూ. 21 కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు ఈ ఇసుక డబ్బులు వెళుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేను, అధికారులను హెచ్చరి స్తున్నా.. తక్షణమే ఇసుకడంప్ ఇక్కడ నుంచి తీసివేయాలన్నారు. రోగులు, డాక్టర్లు, పనిచేసే సిబ్బంది ప్రాణాలను కాపాడండి ! వారి ప్రాణాల పట్ల ప్రభుత్వానికి బాధ్యత లేదా? అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా అసుపత్రి వద్ద ఇసుక దంపులు పెట్టలేదన్నారు. మార్కెట్ యార్డులో, ప్రభుత్వ ఆసుపత్రిలో ఇసుక దంపులు పెట్టి అమ్ముకోవడానికి వచ్చారా అంటూ నిల దీశారు. ప్రకృతి సంపదను వందల కోట్లు దోచేసి ఇష్ట రాజ్యాంగా అమ్ముకుంటున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇక్కడ నుంచి ఇసుక డంపింగ్ యార్డు తొలగించేస్తామని దేవినేని ఉమా హామీ ఇచ్చారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే మహాశక్తి : ముద్దరబోయిన



**నూజివీడు (చైతన్యరథం):** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికే చంద్రబాబు నాయుడు మహాశక్తి పథకాలను ప్రవేశపెట్టారని ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహాశక్తి పథకంపై సమావేశానికి నూజివీడు నియోజకవర్గ తెలుగు మహిళలు తరలి వెళ్లారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నాయకత్వంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి అధ్వర్యంలో భారీగా తెలుగు మహిళ లు తరలి కార్యాలయానికి వెళ్లారు. ఈ సంద ర్భంగా తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మహాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారని అమ్మకు వందనం పథ కం కింద చదువు కుంటున్న ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు ఇవ్వడంతోపాటు, దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళలకు నెలకు 1500 రూపాయలు, మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర అంశా లతో మహిళలపై చర్చించి మరింత మెరుగైన పథకాలు రూపొందించి పూర్తిస్థాయి మేనిఫెస్టో రూపకల్పన సమావేశం నిర్వహిస్తున్న చంద్రబాబు నాయుడుకి అండగా ఉండేందుకు మహిళలు తరలి వెళ్లడం అభినందనీయమని ముద్దరబోయిన అన్నారు.

## మిని మేనిఫెస్టోతో ఇంటింటికి చదలవాడ



**నరసరావుపేట (చైతన్యరథం):** ఐదు కోట్ల ఆంధ్రుల 'భవిష్యత్తుకు గ్యారెంటీ' ఇస్తూ తెలుగు దేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోను నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామ పరిధి లోని ఎస్.ఆర్.కే.టి కాలనీ నందు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఇంటింటికి తిరుగుతూ మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటిలోనూ చదలవాడకు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నరసరావుపేట అవినీతి అనకొండగా తయారయ్యారని, సహజ వనరులను దోచుకుంటూ, ప్రభుత్వ భూములను, దేవాదాయ భూములను ఆక్రమిస్తూ, అక్రమ మైనింగ్, మట్టి తవ్వకాలు, అక్రమ లేఔట్లు, రేషన్ రవాణా మాఫియాలతో నరసరావుపేటను దోచుకుంటున్నార న్నారు. గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అవినీతి, అక్రమాలను ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తే ఆధారాలుంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. చర్చిద్దాం రమ్మంటే అవినీతి బయటపడుతుందని పారిపోతున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా అవినీతి, అక్రమార్కుడైన ఎమ్మెల్యే గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఓడించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో 'మన ఇంటికి మన వర్మ'

▲ నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టిన మాజీ ఎమ్మెల్యే

**పిఠాపురం (చైతన్యరథం):** టీడీపీ మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, పేద, మధ్యతరగతి వారికి లబ్ధి కలిగేలా పథకాలు రూపొందించడం జరిగిందని నియోజకవర్గ టీడీపీ నేత ఎన్.వీ.ఎస్.ఎన్ వర్మ వ్యాఖ్యానించారు. శుక్రవారం మన ఇంటికి మన వర్మ... కార్యక్రమంలో భాగంగా పిఠాపురం టౌన్‌లో పాదయాత్ర నిర్వహించారు. భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ హయాంలో ప్రతి ఇంటికి త్రాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో రూ.30 కోట్లతో ప్రత్యేకంగా వాటర్ స్కీం తెచ్చామని, సుమారుగా 900 కుటుంబాలకు టిడ్కో ఎన్టీఆర్ గృహాలు నిర్మించి అందుబాటులో ఉంచామన్నారు. టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించకుండా ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు తక్కువ ధరకే భోజనం అందించామని, వైసీపీ




అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాంటీన్లను రద్దు చేసిందన్నారు. సి.సి.రోడ్ల నిర్మాణం కోసం రూ.6 కోట్ల ఖర్చు చేయడంతో పాటు, మూడు కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయక కమిటి సభ్యులు, మండల, టౌన్ పార్టి ప్రెసిడెంట్స్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ లు, ఐ సభ్యులు, నాయకులు, సీనియర్ నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో జగన్ చెలగాటం

- మద్యంతో ఖజానా నింపుకుంటున్న జగన్
- అధికారంలోకి రావడానికి చెప్పిందొకటి, వచ్చాక చేసింది మరొకటి
- రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలి
- కడప నియోజకవర్గ టీడీపీ నేతలు




**కడప (చైతన్యరథం):** దేశంలో ఎక్కడా లేని, ఎక్కడా చూడని జే బ్రాండ్ మద్యం తెచ్చి అమ్ముకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ కొన్ని వేల కోట్లు జగన్మోహన్‌రెడ్డి ఖజానా నింపుకుంటున్నాడని కడప నియోజకవర్గ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, కడప నియోజకవర్గ ఇన్చార్జ్ వి.ఎస్ అమీర్‌బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరిలతో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. జగన్మోహన్‌రెడ్డి మద్యపానం నిషేధమన్నాడు, ఇప్పుడు చూస్తే దేశంలో ఎక్కడా లేని ఎక్కడా చూడని జే బ్రాండ్ తెచ్చి అమ్ముకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ కొన్ని వేల కోట్లు జగన్మోహన్ రెడ్డి ఖజానా నింపుకుంటున్నాడని, ఇసుక మాఫియాలో గత ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబునాయుదు అతి తక్కువ ధరకే ప్రజలకు ఇసుక ఇస్తుంటే ఇప్పుడు ఈ గవర్న మెంట్‌లో జగన్ రెడ్డి తన ఇష్టం వచ్చినట్టు తన అనుచరులను పెట్టి కొన్నివేల కోట్లు దండుకుంటు న్నాడన్నారు. అలాగే అమ్మ ఒడి రూ.15000 అన్నాడు. ఇప్పుడు చూస్తే ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే అని రూ.13000 ఇస్తున్నాడు. మళ్లీ అ అమ్మ ఒడి పథకంలో ఏదోక కారణంతో రాష్ట్రంలో 100 మందిలో 10 మందికి ఇచ్చి మిగతా వాళ్లకు పంగ నామాలు పెట్టినా డన్నారు. ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం లోకి వస్తానే పింఛను 2000 నుంచి 3000 చేస్తాను అని చెప్పి ఇప్పుడు చూస్తే మాట మార్చాడు. అలా చెప్పు కుంటూ పోతే పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ,కరెంటు, రైతుల రుణమాఫీ, డ్వాక్రా మహిళల రుణమాఫీ, ఇంటి పన్నులు, నీటి పన్నులు, నిత్యవసర ధరలు చూస్తే అకాశాన్ని అంటుకున్నాయి ఏమి కొనేదానికి లేదు, ఏమి తినేదానికి లేదు అనే విధంగా ఈ జగన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలందరి మీద తన ఇష్టం వచ్చినట్టు బాదుడే బాదుడు అని మోదుతూ రాష్ట్రంలోని ప్రజలంద రినీ పీడిస్తూ అనేక విధాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతూ కొన్ని వేల కోట్లు డబ్బులు దండు కుంటున్నాడన్నారు. రాష్ట్రం బాగుపడాలి అంటే నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని అప్పుడు ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందని ఆయన ప్రాతికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, 47 డివిజన్ ఇంచార్జ్ కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం టీడీపీ కృషి

ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ



**ఒంగోలు (చైతన్యరథం):** వెనకబడిన బీసీ వర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వడ్డెర సమితి నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొని మాట్లాడుతూ.. బీసీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్లాలనే లక్ష్యంతో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బీసీ సాధికారత సమితులను ఏర్పాటు చేసి వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. వడ్డెర సాధికార సమితి కమిటీ త్వరగా ఏర్పాటు చేసుకొని వడ్డెర సమస్యల పరిష్కారించడం కోసం అందరూ కలసి బాగా కృషి చేయాలని వడ్డెర సాధికార జిల్లా అధ్యక్షుడు బి.వెంకట రత్నంకు సూచించారు. అదేవిధంగా ఈ నెల 17వ తేదీ నుండి ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు "యువగళం" పాదయాత్ర జరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ ఈ పాదయాత్రలో పాల్గొని లోకేష్ బాబు పాదయాత్రను విజయవంతం చేయాలని నూకసాని బాలాజీ విజ్ఞప్తి చేసారు. జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షుడు బి. వెంకట రత్నం మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నాపై నమ్మకంతో ఎంతో బాధ్యత కలిగిన అధ్యక్ష పదవిని ఇచ్చిందని, దానికి తగ్గట్లుగానే వడ్డెర సామాజిక వర్గ అభివృద్ధి కోసం నా వంతు శాయ శక్తులా కృషి చేసి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్య మంత్రి చేయడమే ధ్యేయంగా.. త్వరలోనే వడ్డెర సాధికార సమితి కమిటీని పూర్తి స్థాయి లో ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తామని అన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు బత్తుల వెంకటరత్నం, గిద్దలూరు నియోజక కన్వీనర్ పల్లెపు కోటేశ్వరరావు, కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ దేవండ్ల మాధవ్, చల్లా శ్రీనివాసులు, చల్లా వెంకటేష్ తదిర వడ్డెర సమితి నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా జీవి ఆంజనేయులు జన్మదిన వేడుకలు



**పల్నాడు (చైతన్యరథం) :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు జన్మదినం సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలసి కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం నరసరావుపేట పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్లో ఉన్న పేషంట్‌లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జివి ఆంజనేయులు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన శివశక్తి ఫౌండేషన్ ద్వారా కొన్ని వేల మంది పేద ప్రజలకు, చదువుకొనే విద్యార్థులకు సేవలు అందిస్తున్నారని, గతంలో వినుకొండ నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహియించారని, రాబోయే కాలంలో మరిన్ని పదవులు అవరోధించాలని అకాక్షించారు. ఆయన సారాధ్యంలో రాబోయే ఎన్నికల్లో జిల్లాలో ఉన్న ఏడూ నియోజక వర్గాలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ, రాష్ట్ర బీసిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి అత్తులూరి సుబ్బు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మేత కోటిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కడియాల రమేష్, టిడిపి నాయకులు మక్కెన ఆంజనేయులు, జిపి. కుమార్, మధు, కొట్టా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# మహాశక్తి కార్యక్రమానికి తరలివెళ్లిన తెలుగు మహిళలు

- జెండా ఊపి వాహనాలు ప్రారంభించిన టీడీపీ నేతలు
- యాత్ర విజయవంతం చేయాలని పిలుపు

**అమరావతి (చైతన్యరథం) :** తెలుగుదేశం జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో.. శుక్రవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రత్యేకంగా మహాశక్తి కోసం ఏర్పాటు చేసిన వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. మేనిఫెస్టోలో మహిళల కోసం పొందుపరిచిన ప్రతి అంశా న్ని తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసి చూపుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు... ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగు మహిళా అధ్యక్షురాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తెలుగు మహిళలు మంగళగిరి పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు. ఆయా నియోజకవర్గల టీడీపీ ముఖ్య నేతలు తెలుగు మహిళలు ప్రయాణిస్తున్న వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. మహాశక్తి కార్యక్రమానికి మైలవరం నియోజకవర్గం నుండి బయలుదేరిన మహిళలకు దేవినేని ఉమామహేశ్వరరావు అభినందనలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఒంగోలు నుంచి పలువురు తెలుగుమహిళలు మహశక్తి కార్యక్రమానికి తరలివెళ్లారు. జగ్గయ్యపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో మహాశక్తి








కార్యక్రమంలో పాల్గొనేందుకు పలువురు మహిళలు మంగళగిరి పయనమైయ్యారు. వారు ప్రయాణిస్తున్న కార్లకు శ్రీరాం తాతయ్య జెండా



ఊపి ప్రారంభించారు. విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన తెలుగు మహిళలు మహాశక్తి కార్యక్రమానికి తరలి వెళ్లారు.

## గ్రామ పంచాయతీల్లో దొంగలు పడ్డారు

- సర్పంచుల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వైవిబి రాజేంద్రప్రసాద్




**విజయవాడ (చైతన్యరథం):** రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీల్లో దొంగలు పడ్డారని, సర్పంచులకు తెలియకుండానే వారి ఖాతాల్లోని నుంచి రూ.8,660 కోట్లు దోపిడీకి గురైయ్యాయని, ఆ దొంగలను పట్టుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీల్లోని నిధులు కాజేసిన వారిపై రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో రాజకీయాలకతీతంగా ఈనెల 17వ తేదిన సర్పంచులందరూ ఆయా జిల్లాల ఎస్పీలను కలిసి ఫిర్యాదు చేయాలని సర్పంచుల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. విజయవాడలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.వీ.బీ మాట్లాడుతూ... 20-7-2023 గురువారం రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అత్యవసర సమవేశాలు ఏర్పాటు చేసి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ప్రధాని, రాష్ట్రపతి, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌లకు లేఖలు రాయాలని నిర్ణయించామన్నారు. 24-7-2023 సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లకు స్పందనలో వినతి పత్రాలతో అందించాలని, జూలై చివరి వారంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సమావేశం తీర్మానించారు. అగస్టు 5, 6 తేదిల్లో తెలంగాణలోని ఖమ్మంలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొనాలని, అగస్టు 25 నుంచి వరుసగా 13 రోజులపాటు అన్ని జిల్లా కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు ఏర్పాటు చేయాలని సమావేశం తీర్మానించారు. ఈ కార్యక్రమాలతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఇళ్ల ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా గుంటూరు ఆటోనగర్

- దారుణంగా మారిన రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, పారిశుధ్యం
- గుంటూరు ఆటోనగర్‌లో టీడీపీ నేత నసీర్ అహ్మద్ పర్యటన




**గుంటూరు (చైతన్యరథం):** ఆటోనగర్‌లో పారిశుధ్యం, రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు సరిగా లేకపోవడంతో ఆ ప్రాంతమంతా అధ్వానంగా తయారైందని, ఆటోనగర్ నుంచి వేల రూపాయాల పన్నులు వసూల్ చేస్తున్న కార్పొరేషన్... కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దుర్మార్గమని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మహ్మద్ నసీర్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గుంటూరు ఆటోనగర్‌లో పర్యటించిన ఆయన... పలువురు వ్యాపారుల్ని, కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటోనగర్ ప్రాంతంలో ఎక్కడా ఒక్క మంచినీటి కుళాయి కూడా లేదన్న ఆయన... నిత్యం 15000 మందికి ఉపాధి లభించే ప్రాంతంలో వసతలు లేకపోవడం బాధాకరమన్నారు. టీడీపీ హయాం లో నిర్మించిన వాటర్ ట్యాంక్ నిర్వహణను నేటి పాలకులు పూర్తిగా గాలి కొదిలేశారని మండిపడ్డారు.

ఆటోనగర్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతూ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ గోపాలకృష్ణకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ వర్తకుల సంఘం నాయకులు ఎస్.ఎమ్ బాషా, మెహమూడ్, తాజు, అన్వార్, వెంకటరెడ్డి, ఖాజా మెకానిక్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.ఎస్.పి జాద, కరీముల్లా, మున్వార్, ఖుద్దుస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ బడా రాజన్.. ఎమ్మెల్యే కిలారి చోటా రాజన్

- పొన్నూరును ఆటోనగర్ పేరుతో భూదోపిడికి రోశయ్య యత్నం
- శ్రీ భావనారాయణ స్వామి భూముల వ్యవహారంలో తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- మీడియా సమావేశంలో అధికార పార్టీ ఎమ్మెల్యేపై మండిపడ్డ ధూళిపాళ్ల నరేంద్రకుమార్



**పొన్నూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో జగన్ సంక్షేమం పేరుతో దోచుకుంటుంటే... ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అభివృద్ధి పేరుతో నియోజకవర్గాన్ని దోచుకుంటున్నాడని టీడీపీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నూరు పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పొన్నూరు ఆటోనగర్ పేరుతో రైతులను మోసం చేసి భూములు దోచుకోవాలని చూస్తే పోరాటం చేస్తా మని హెచ్చరించారు. తాము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్ప లేని ఎమ్మెల్యే రోశయ్య తిరిగి ఎదురుదాడి చేయడం దుర్మార్గమన్నారు. రూ.60 కోట్ల ఆస్తిపై కన్నేసిన ఎమ్మెల్యే అది ఎక్కడ తనకు దక్కకుండా పోతుందోనన్న బెంగతో, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, దేవుడి ముందు నిలబడి అబద్ధాలు చెబితే నిజాలు అయిపోతాయా? అని దూళిపాళ్ళ ప్రశ్నించారు. దేవస్థానం భూములు కాజేసి తిరిగే ఆ దేవుడి ముందే నిలబడి నిస్సిగ్గుగా అబద్ధాలు మాట్లాడడం రోశయ్యకే చెల్లిందన్నారు. 2019లో ఆలయ భూములు స్వాహాకు కుట్రకు తెర తీశారని, 19.99 ఎకరాల భూమిని 33 సంవత్సరాలు లీజు కోసం వాణిజ్య అవసరాల కోసం ప్రతిపాదిస్తే ఆలయ అనువంశిక ధర్మకర్త దానిని వ్యతిరేకించడంతో ఆ ప్రతిపాదన ఆగిపోయిందన్నారు. దేవాలయ ధర్మకర్తలను బెదిరించి భూములు స్వాహా చేయ డానికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తన సతీమణి సరస్వతీని ట్రస్ట్ బోర్డులో నియమించడం వాస్తవం కాదా? అని ధూళిపాళ్ళ నరేంద్ర విమర్శించారు. ఆటోనగర్ కోసం ప్రతిపాదించిన భూముల తీర్మానం సమయంలో అనువంశక ధర్మకర్త ఎందుకు సంతకం చెయ్యలేదో పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులతో కిలారి రోశయ్య తమపై బురద జల్లాలని చూడటం బాధాకర మన్నారు. టీడీపీ హయాంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని చూడగా బాధితుల నుండి వచ్చిన విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని ఆర్ అండ్ బీ, పురపాలక సంఘం నుంచి నిధులు మంజూరు చేయించామని నరేంద్ర తెలిపారు. పొన్నూరు పట్టణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 117 కోట్లు మంజూరుకు ప్రతిపాదన చేసిందని, అదే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు వాయిదా పడ్డాయన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే కిలారుకు చిత్తశుద్ధి ఉంటే రోడ్డు విస్తరణ పనులు, ఆటోనగర్ నిర్మాణం, షాదీ ఖానా, చేబ్రోలు వంతెన నిర్మాణాలు ఎందుకు చేపట్టలేద న్నారు. నాలుగేళ్లు పాటు నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన రోశయ్య... ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డ్రామాలకు తెర తీశారన్నారు. ఎమ్మెల్యే రోశయ్యకు చిత్తశుద్ధి ఉంటే శ్రీభావనారాయణ స్వామీ భూముల వ్యవహారంలో తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ధూళిపాళ్ల డిమాండ్ చేశారు.

## గుంటూరు ఛానల్ పొడిగింపుకు నిధులు కేటాయించండి

- నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన
- 40 ఏళ్లగా రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు ఆందోళన చేస్తున్నాయి
- టీడీపీ హయాంలో మంజూరు చేసిన నిధులు విడుదల చేయాలి
- సంఘీభావం తెలిపిన టీడీపీ తెలుగు రైతు విభాగం



**గుంటూరు (చైతన్యరథం):** రైతులు, ప్రజల చిరకాల వాంఛైన గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు వెంటనే నిధులు కేటాయించాలని టీడీపీ తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. గత 17 రోజులుగా నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసనకు టీడీపీ తెలుగు రైతు విభాగం నేతలు తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ రైతులతో కలసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం వల్ల ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, పెదనందిపాడు, కాకుమాను, పర్చూరు మండలాల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు, 50 గ్రామాలకు త్రాగునీరు సమస్య పరిష్కారం అవుతుందన్నారు. 40 ఏళ్లుగా రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు ఆందోళన చేస్తున్నాయని, గత ప్రభుత్వం ఛానల్ పొడిగింపుకు అంగీకరించి రూ.274.53 కోట్లు కేటాయించిందని అనంతరం ఎన్నికలు రావడంతో సమస్య మొదటికొచ్చిందన్నారు. టీడీపీ హయాంలో మంజూరు చేసిన నిధులను వైసీపీ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, లేదంటే రాబోయే రోజుల్లో నిరసన మరింత ఉధృతం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాతిరెడ్డి లక్ష్మారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, తెలుగు రైతు గుంటూరు జిల్లా ఉపాధ్యాక్షులు కుర్రి సుబ్బారెడ్డి, తెలుగు రైతు ప్రత్తిపాడు అధ్యక్షుడు వెలివెల్లి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత సంక్లిష్టమైన చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతం

- సంతోషం వ్యక్తం చేసిన నెల్లూరు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్



**నెల్లూరు (చైతన్యరథం) :** శ్రీహరి కోట లోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో చంద్రయాన్-3 ప్రయోగాన్ని విజయ వంతం చేసిన భారత ఇస్రో శాస్త్ర వేత్తలకు అబ్దుల్ అజీజ్ అభినందనలు తెలిపారు. ఇస్రో ప్రపంచంలోనే గొప్ప అధ్యయన, ప్రయోగ కేంద్రంగా నిలుస్తు న్నదని ఇలాంటి విజయాలు మరెన్నో సాధిం చాలని ఆకాంక్షించారు. చంద్రయాన్ 3 ప్రయోగం విజయ వంతం కావడం పరిశోధన రంగంలో మరో కీలక మైలురాయి అని కొనియాడారు.ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్, శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బందిని అబ్దుల్ అజీజ్ శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్ మాటలు గాలి మాటలేనా..?

- నమ్మి ఓటేస్తే వైసీపీ ప్రభుత్వం పేదలకు నమ్మకద్రోహం
- టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి



**అనంతపురం (చైతన్యరథం):** పేదలకు ప్రభుత్వమే ఆప్షన్-3 కింద ఇళ్లను ఉచితంగా కట్టిస్తామని, అక్కా చెల్లెమ్మలకు తాళం చెవి చేతికి అందిస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి జగన్ హామీ ఏమైందని జిల్లా తెలుగుదేశం పార్టి మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి.తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ.. గుత్తేదా రులు ఇళ్లను నిర్మిస్తే లబ్ధిదారులు రూ.35000లు కట్టాలని అనంతపురం జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారులు పేర్కొనడం సబబు కాదన్నారు. నమ్మి ఓటేస్తే వైసీపీ ప్రభుత్వం పేదలకు నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. ముఖ్యంగా పేద మహిళా కుటుంబాలు, వృద్ధులు, ఒంటరి మహిళలు వేల రూపాయలు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు.

చైతన్యరథం

# ఫ్రాన్స్ అత్యున్నత పౌర, సైనిక పురస్కారం



ప్రధాని మోదీకి అరుదైన గౌరవం

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి ఫ్రాన్స్‌లో అరుదైన గౌరవం లభించింది. ఆ దేశపు అత్యున్నత పౌర, సైనిక పురస్కారం అయిన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ హానర్'ను ఇచ్చి సత్కరించింది. ఈ అవార్డును ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రదానం చేశారు.

ఈ అవార్డు అందుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు. దీంతో భారత ప్రజల తరఫున ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ హానర్ ను ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రముఖ నాయకులు అందుకున్నారు. ఇందులో దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా, అప్పటి వేల్స్ ప్రిన్స్ కింగ్ చార్లెస్, జర్మనీ మాజీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఐక్యరాజ్యసమితి మాజీ సెక్రటరీ జనరల్ బౌత్రోస్ బౌత్రోస్-ఘాలి ఉన్నారు. ఎలిసీ ప్యాలెస్‌లో గురువారం (ఫ్రాన్స్ కాలమానం ప్రకారం) జరిగిన ఈ అవార్డు ప్రదానోత్సవం అనంతరం ప్రధాని మోదీకి మాక్రాన్ విందు ఇచ్చారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం గురువారం పారిస్ చేరుకున్న ప్రధానికి విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. విమానాశ్రయంలో ఆయనకు ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బోర్న్ స్వాగతం పలికారు.

# మహారాష్ట్ర స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ: మహారాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసు ఇచ్చింది. కొందరు ఎమ్మెల్యేలను శాసనసభ సభ్యత్వాలకు అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై నిర్ణీత కాలంలో నిర్ణయం తీసుకునేలా ఆదేశించాలని కోరుతూ దాఖలైనపిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం ఈ నోటీసును జారీ చేసింది. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో పలువురు శివసేన ఎమ్మెల్యేలు బీజేపీతో కలిసి మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో షిండే సహా 39మంది ఎమ్మెల్యేలను శాసన సభ సభ్యత్వాలకు అనర్హులుగా ప్రకటించాలని అవిభాజ్య శివసేన చీఫ్‌విప్ సునీల్ ప్రభు వేర్వేరుగా పిటిషన్లను సభాపతికి సమర్పించారు. దీనిపై నిర్ణయం తీసుకోవడంలో సభాపతి రాహుల్ నార్వేకర్ తాత్సారం చేస్తున్నారని, నిర్ణీత సమయంలో సరైన నిర్ణయం తీసుకునేలా ఆదేశించాలని సునీల్ ప్రభు సుప్రీంకోర్టును కోరారు. ప్రభు తరఫున సీనియర్ అడ్వకేట్ దేవదత్ కామత్ వాదనలు వినిపిస్తూ, సమంజసమైన సమయంలో ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని రాజ్యాంగ ధర్మాసనం మే 11న రాహుల్ నార్వేకర్‌ను ఆదేశించినప్పటికీ, ఆయన చర్యలు తీసుకోవడం లేదని సుప్రీం కోర్టుకు తెలిపారు. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ వై.చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం స్పందిస్తూ, స్పీకర్‌కు నోటీసు జారీ చేస్తామని, స్పందించేందుకు రెండు వారాల గడువు ఇస్తామని తెలిపింది. కాగా మే 11న ధర్మాసనం ఆదేశాలు ఇచ్చిందని, ఆ తర్వాత తాను మూడుసార్లు నార్వేకర్‌కు లేఖలు రాశానని ప్రభు చెప్పారు. అనర్హత పిటిషన్లపై సమంజసమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కనీసం ఒకసారి అయినా సభాపతి విచారణ జరపలేదన్నారు. స్పీకర్ తన రాజ్యాంగ బద్ధ కర్తవ్యాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనర్హత పిటిషన్లపై నిర్ణయాన్ని జాప్యం చేస్తూ, షిండే చట్టవిరుద్ధంగా కొనసాగడానికి అనుమతి ఇస్తున్నారని ఆరోపించారు. షిండే, మరో 15 మంది ఎమ్మెల్యేలను శాసనసభ సభ్యత్వాలకు అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ అవిభాజ్య శివసేన తరఫున ప్రభు 2022 జూన్ 23న పిటిషన్లను దాఖలు చేశారు. వీరికి గత ఏడాది నోటీసులు జారీ అయినప్పటికీ, వారు తమ సమాధానాలను ఇప్పటికీ సమర్పించలేదు. తరువాత గత ఏడాది జూన్ 25న ఇద్దరు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలకు, 22మంది శివసేన ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా ప్రభు పిటిషన్లు దాఖలు చేశారు. షిండే సహా 39 మంది ఎమ్మెల్యేలు శివసేన పార్టీ విప్‌ను ధిక్కరించారని, వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జూలై 3న, జూలై 5న వేర్వేరుగా పిటిషన్లను దాఖలు చేశారు.

# జమ్ము, కాశ్మీర్‌లో వలస కూలీలపై కాల్పులు

శ్రీనగర్: జమ్ము, కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో బీహార్‌కు చెందిన ముగ్గురు వలస కూలీలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి తీవ్రంగా గాయపర్చారు. ఈ ఘటన గగ్రాన్ ప్రాతంలో చోటు చేసుకుంది. సరుకులు తెచ్చుకునేందుకు దుకాణానికి వెళ్లిన కూలీలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీనిపై సమాచారం అందిన వెంటనే ఆ ప్రాంతాన్ని పోలీసులు, సైన్యం చుట్టుముట్టాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని అన్మోల్‌కుమార్, పింటూ కుమార్ ఠాకూర్, హీరాలాల్ యాదవ్‌గా గుర్తించారు. వీరిలో ముగ్గురు బీహార్‌లోని సుపౌల్ జిల్లాకు చెందినవారు.క్షతగాత్రులను చికిత్స కోసం వెంటనే హాస్పిటల్‌కు తరలించామని కాశ్మీర్ జోన్ పోలీసులు ట్వీట్ చేశారు.ఈ దాడిని నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఖండించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిరారు. ఇది చాలా దురదృష్టకరం. ఈ దాడిని ఖండిస్తున్నాం. క్షతగాత్రులు త్వరగా, పూర్తిగా కోలుకుంటారని ఆశిస్తున్నాను అని ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు. షోపియాన్ జిల్లా గగ్రాన్‌లో నిరాయుధులైన స్థానికేతర కార్మికులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జమ్మూ కశ్మీర్ బీజేపీ అధికార ప్రతినిధి అల్తాఫ్ ఠాకూర్ తెలిపారు. కిరాణా సరుకులు కొనడానికి వెళ్లిన ముగ్గురు స్థానికేతర కార్మికులపై జరిగిన భయంకరమైన దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల నిరాశ, అమానవీయత, చౌకబారుతనాన్ని ఇది ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఈ చర్యకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఠాకూర్ పోలీసులను కోరా రు. గాయపడిన ముగ్గురూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



కునో నేషనల్ పార్క్‌లో

# మరో చిరుత మృతి

భూపాల్:మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్‌పార్క్‌లో మరో మగ చిరుత మరణించింది. ఇక్కడ గత నాలుగు నెలల్లో ఏడు చిరుతలు మృతి చెందగా, ఇది ఎనిమిదవది.ఆఫ్రికన్ చిరుత సూరజ్ మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారులు తెలిపారు. మంగళవారం నేషనల్‌పార్క్‌లో తేజస్ అనేమరో మగ చిరుత మృతిచెందింది. ఆడ చిరుతతో హింసాత్మక పోరాటం తర్వాత తేజస్ కోలుకోలేకపోయిందని శవ పరీక్షలో వెల్లడైంది. గత మార్చి 27న, సాషా అనే ఆడ చిరుత కిడ్నీ వ్యాధి కారణంగా మరణించింది, ఏప్రిల్ 23న, మగ చిరుత ఉదయ్ గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో మరణించింది.మే 9న, దక్ష అనే ఆడ చిరుత హింసాత్మకంగా పరిణమించిన సంభోగప్రయత్నంలో మరణించింది. మే 25న రెండు చిరుత పిల్లలు తీవ్ర వాతావరణ పరిస్థితులు, డీ హైడ్రేషన్ కారణంగా చనిపోయాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన చిరుతల పునరుద్ధరణ కార్యక్రమం ఆపరేషన్ చీతాలో భాగంగా దక్షిణాఫ్రికా, నమీబాయా దేశాల నుండి 20చీతాలను తెప్పించిన విషయం తెలిసిందే. ఆపరేషన్ చీతా కార్యక్రమానికి తాజా చిరుత మరణం మరో దెబ్బగా చెప్పవచ్చు. అంతకుముందు, ఏడు చిరుతల మరణాల వెనుక సంరక్షణా లోపాలు లేవని కేంద్రం పేర్కొంది.

# అజిత్‌కు ఆర్థికశాఖ



ముంబయి: మహారాష్ట్రలోని శివసేన-బిజెపి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేరి, గత నెలలో తన బాబాయ్, పార్టీ అధినేత శరద్ పవార్‌పై తిరుగుబాటుకు నాయకత్వం వహించిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నాయకుడు అజిత్ పవార్‌కు కీలక ప్రతిఫలం లభించింది. గత నెలలో మహారాష్ట్ర రాష్ట్ర మంత్రివర్గంలోకి ప్రవేశించిన తొమ్మిది మంది ఎన్‌సిపి ఎమ్మెల్యేలకు శుక్రవారం శాఖలు కేటాయించారు. ప్రణాళికా శాఖతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన ఆర్థిక శాఖకు అజిత్ పవార్‌కు కేటాయించారు. మరో సీనియర్ నేత, చగన్ భుజబల్‌కు ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల రక్షణ శాఖలు కేటాయించారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిలో చీలిక తర్వాత ఈ తొమ్మిది మంది ఎమ్మెల్యేలు గత నెలలో శివసేన-బిజెపి ప్రభుత్వంలోకి ప్రవేశించిన తరువాత ఇప్పుడు శాఖలు కేటాయించారు. కాగా శాఖల కేటాయింపు తీవ్ర చర్చకు దారి తీసింది, సంకీర్ణంలోని కొంతమంది పాత సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు నివేదికలు వచ్చాయి.

# వాగ్నర్ గ్రూపునకు రష్యాలో పని చేసే అవకాశం

## అధ్యక్షుడు పుతిన్

మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. వాగ్నర్ కిరాయి సైనికుల బృందానికి రష్యాలో సేవ చేసే అవకాశాన్ని ఇచ్చారు. రష్యా దినపత్రిక కొమ్మర్‌సంట్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పుతిన్ ఈ విషయం చెప్పారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన వాగ్నర్ బృందం నాయకుడు యెవ్జెనీ ప్రిగోజిన్ గత నెలలో హటాత్తుగా తిరుగు బాటు చేసి, తన సైన్యాన్ని మాస్కో దిశగా నడిపి రెండు రోజుల్లోనే వెనక్కి తగ్గిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గత నెల చివర్లో దాదాపు మూడు డజను మంది వాగ్నర్ యోధులు, వారి వ్యవస్థాప కుడు యెవ్జెనీ ప్రిగోజిన్‌తో పుతిన్ సమావేశమ య్యారు. యోధులు వారి ప్రస్తుత కమాండర్ కిందే పనిచేసే అవకాశం ఇస్తున్నట్లు పుతిన్ చెప్పారు. అయితే అదే సమయంలో వాగ్నర్ కిరాయి సైన్యం ఉనికి అసలు తమ దేశంలో లేనట్లుగా పుతిన్





మాట్లాడారు. ప్రైవేట్ సైన్యం ఏర్పాటు నిర్ణయం అనేది రష్యా ప్రభుత్వం, పార్లమెంటు తీసుకోవాల్సిన నిర్ణయమన్నారు. ప్రస్తుతం తమ దేశంలో అలాంటి చట్టం ఏదీ లేదన్నారు. అయితే రష్యా సైన్యం తూర్పు ఉక్రెయిన్‌లోకి ప్రవేశించడంలో వాగ్నెర్ యోధులు కీలక పాత్ర పోషించారు. మేలో బఖ్‌ముట్ నగరాన్ని కొన్ని నెలల యుద్ధాల తర్వాత స్వాధీనం చేసుకోవడంలో కీలక శక్తిగా ఉన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే వాగ్నర్ ఉనికిలో లేదు అని పుతిన్ చెప్పటం గమనార్హం.

## 174 ఏళ్లలో అత్యంత వేడి మాసంగా గత జూన్

న్యూయార్క్: గత 174 సంవత్సరాల్లో అత్యంత వేడి మాసంగా గత జూన్ నెల నిలి చింది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా), నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫి యరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్‌ఓఏఏ)తో సహా, శాస్త్రవేత్తల స్వతంత్ర విశ్లేషణ ప్రకారం, 174 సంవత్సరాల తరువాత గత జూన్ నెల అత్యంత వేడి మాసంగా నమోదయింది. ఎల్‌నినో వాతా వరణ పరిస్థితులు కూడా ఉష్ణోగ్రతలు చాలా వేడిగా ఉండడానికి ఒక కారణమని ఎన్‌ఓఏఏ తెలిపింది.

పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే ఎల్‌నినో సాధారణ కంటే ఎక్కువ వేడిని కలిగిస్తుంది, అదనపు వేడి ప్రపంచవ్యాప్తంగా వాతావరణా న్ని, ప్రపంచ ఉష్ణోగ్రతలను పెంచుతుందని తెలి పింది. యూరోపియన్ యూనియన్‌కు చెందిన కోపర్నికస్ క్లైమేట్‌చేంజ్ సంస్థ నివేదిక పకారం, ఈ సంవత్సరం జూన్ ప్రపంచ వ్యాప్తంగా 1991-2020 సగటు కంటే కేవలం 0.5 డిగ్రీల సెల్సియస్ డిగ్రీల మేర ఎక్కువ వేడిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా, 174 సంవత్సరాల ఎన్‌ఓఏఏ రికార్డులో ఈ ఏడాది జూన్ అత్యంత వెచ్చని జూన్‌గా రికార్డు సృష్టించింది. అదేవిధం గా ఈ ఏడాది జనవరి-జూన్ మధ్య కాలం ప్రపంచ ఉపరితల ఉష్ణోగ్రత రికార్డులో మూడవ అత్యంత వెచ్చని కాలంగా నిలిచింది. మేలో ఉద్భవించిన బలహీనమైన ఎల్ నినో పరిస్థితు లు జూన్‌లో బలపడి. సగటు కంటే ఎక్కువ సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు నమోదయ్యా యని ఎన్‌ఓఏఏ తెలిపింది.

# వైద్య రంగం చరిత్రలోనే అద్భుతం

### మెడ నుంచి దాదాపు వేరైన తలను అతికించిన వైద్యులు

టెల్‌అవీవ్: వైద్య రంగం చరిత్రలోనే అద్భుతం అనే విధంగా, ఇజ్రాయెల్‌లోని వైద్యులు 12 ఏళ్ల బాలుడికి అసాధారణమైన మరియు సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేశారు. మెడ నుంచి దాదాపు వేరైన తలను తిరిగి అతికించారు. సులేమాన్ హసన్ అనే 12 ఏళ్ల బాలుడు సైకిల్‌పై వెళుతుండగా కారు ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. తలని అతని మెడ భాగం నుండి తల దాదాపు వేరైపోయింది. అంతర్గత శిరచ్ఛేదం అనిపించే విదంగా బాలుడి పుర్రె అతని వెన్నెముకలోని ఎగువ వెన్నుపూస నుండి విడిపోయింది. ప్రమాదం తర్వాత, బాలుడిని హడాస్సా మెడికల్ సెంటర్‌కు విమానంలో తరలించారు. అక్కడ అతన్ని అత్యవసర శస్త్రచికిత్స కోసం పంపారు. వైద్యుల ప్రకారం, అతని తల "మెడ నుండి దాదాపు పూర్తిగా వేరు చేయబడిన పరిస్థితుల్లో ఆసుపత్రికి తీసుకు వచ్చారు. వైద్యులు సవాళ్లతో కూడిన చాలా క్లిష్టమైన ఆపరేషన్‌కు సిద్ధమయ్యారు. ఆపరేషన్‌కు చాలా గంటలు పట్టిందని, "పాడైన ప్రదేశంలో కొత్త ప్లేట్లు మరియు ఇతర అమరికలను ఉంచి బాలుడి తలను తిరిగి యథాస్థానంలో అతికించగలిగామన్నారు.



వైద్యుల సామర్థ్యంతో పాటు, ఆపరేటింగ్ గదిలోని అత్యంత వినూత్న సాంకేతికత తమకు ఎంతగానో ఉపకరించిందని చికిత్సను పర్యవేక్షించిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఓహాద్ ఈనావ్ చెప్పారు. వైద్యుల బృందం బాలుడి జీవితం కోసం పోరాడింది.. బాలుడు బతికే అవకాశం 50 శాతం మాత్రమే ఉన్నందున అతడు కోలుకోవడం ఒక అద్భుతం కంటే కూడా చాలా ఎక్కువ అన్నారు. ఈ అపరేషన్ గత నెలలో జరిగింది, అయితే వైద్యులు ఇప్పటి వరకు దీనిని వెల్లడించలేదు. బాలుడు హసన్ ఇటీవల ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాడు. అతడు పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షిస్తునే ఉంటామని ఆసుపత్రి వర్గాలు చెప్పాయి.

# బ్రిటన్‌లో ఇద్దరు భారత సంతతి టీనేజర్లకు హత్య కేసులో జైలు

లండన్: బ్రిటన్‌లో ఇద్దరు భారత సంతతి టీనెజర్లకు వోల్వర్‌హాంప్టన్ క్రౌన్ కోర్ట్ గురువారం 34ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. గతేడాది తోటి భారతీయ యువకుడిని పొడిచి చంపినందుకు తాజాగా న్యాయస్థానం ఆ ఇద్దరు నిందితులకు జైలు శిక్షను ఖరారు చేసింది. పూర్తి వివరా ల్లోకి వెళ్తే.. ఇంగ్లండ్‌లోని వెస్ట్ మిడ్‌లాండ్స్ ప్రాంతంలోని వాల్వర్‌హాంప్టన్‌లో 2022, జూలైలో ఈ ఘటన జరిగింది. భారత సంత తికి చెందిన రోనన్ కంద అనే యువకుడిపై మరో ఇద్దరు భారతీయ సంతతి టీనేజర్లు కొడవలి, నింజా కత్తితో దాడి చేసి, పొడిచి చంపేశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న వెస్ట్ మిడ్‌లాండ్స్ పోలీసులు.. ఘట నాస్థలికి చేరుకుని రోనన్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం కోసం



ఆస్పత్రికి తరలించారు. కాగా, పోస్ట్‌మార్టంలో అతడు రెండుసార్లు కత్తిపోట్లకు గురై మరణించి నట్లు వెల్లడైంది. ఈ కేసును ఛాలెంజింగ్‌గా తీసు కున్న వెస్ట్ మిడ్‌లాండ్స్ పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఇద్దరు నిందితులు ప్రబ్‌జీత్ వేధస, సుఖ్మాన్ షెర్గిల్‌లను అదుపులోకి తీసుకున్నారు. గురు వారం ఈ కేసు వోల్వర్‌హాంప్టన్ క్రౌన్ కోర్టులో విచారణకు వచ్చింది. విచారణ సందర్భంగా దోషిగా తేలిన ఇద్దరు ఇండియన్ టీనెజర్లకు కోర్టు శిక్షను ఖరారు చేసింది. ప్రబ్‌జీత్‌కు 18 ఏళ్లు, సుఖ్మాన్‌కు 16 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది.


తెలుగుదేశం పార్టీ
భవిష్యత్తుకు గ్యారెంటీ
సంక్షేమం
అభివృద్ధి
ఇది బాబు గ్యారెంటీ
మహాశక్తి
'తల్లికి వందనం' పేరుతో
మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు
చదువుతుంటే వారందరికీ
ఒక్కొక్కరికి ఏడాదికి
రూ. 15,000
'ఆడబిడ్డ నిధి' నుంచి
18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి
నెలకు రూ.1,500
'దీపం' పేరుతో ప్రతి ఇంటికి
ఏడాదికి ఉచితంగా
3 గ్యాస్ సిలిండర్లు
మహిళలకు ఉచిత
బస్సు ప్రయాణం